# కరీంనగర్ వార్త



ఆదివారం 11, డిసెంబర్ 2022 16 పేజీలు




2లో...

## ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముస్తాబైన గుట్టమీది

# మల్లన్నస్వామి ఆలయం

**ఈనెల 12 నుండి ప్రారంభం కానున్న ఉత్సవాలు**

మల్లాపూర్ – ప్రభాతవార్త : మండలంలోని ఓబులాపూర్ గ్రామంలోని పురగిరి క్షత్రియ పేరుక సంఘం ఆధ్వర్యంలో సుమారు రూ.15లక్షల ఖర్చులతో నిర్మించిన శ్రీగుట్టమీది మల్లన్న స్వామి ఆలయం ప్రతిష్ఠాపన మహోత్సవాలకు ముస్తాబైంది.

# కేసీఆర్‌ది అబ్కారీ సర్కార్



2వ పేజీలో...

## బీజేపీతో కలిసి రండి.. ప్రగతి భవన్ బద్ధలు కొడదాం : ఎంపీ బండి సంజయ్

## రజాకార్లను తరిమికొట్టేందుకే ప్రజా సంగ్రామ యాత్ర



**కోరుట్ల, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేల్లారా మీలో తెలంగాణ రక్తం ప్రవహిస్తే మాతో కలిసి రండి ప్రగతి భవన్ బద్ధలు కొడుదామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. 5వ విడుత ప్రజా సంగ్రామ యాత్ర కోరుట్ల మండలంలో ముగించుకొని కోరుట్ల చేరుకోగా పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మంగళహారులతో ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కార్గిల్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు పాదయాత్రతో వచ్చి స్థానిక కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రసంగించారు.

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి**

**ఫిర్యాదుల చేసిన పట్టించుకోని అధికారులు**

**పై అధికారులు స్పందించి అక్రమ దందాను నిలిపివేయాలని కాంగ్రెస్ డిమాండ్**



2వ పేజీలో...

## రామగుండంలో అక్రమ ఇసుక

# దందా

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజక వర్గంలో ఇసుక అక్రమ దందా యథేచ్ఛగా కొనసాగుతుంది. ఈ దందా గత మూడు నాలుగు సంవత్సరాల నిర్వీరామంగా కొనసాగుతుందని తెలుస్తోంది. ఈ అక్రమ దందా వల్ల ప్రభుత్వ ఆదాయానికి నెలకు సుమారు కోటి రూపాయల గండి పడుతుందని తెలుస్తోంది. రామగుండం నియోజక వర్గంలోని అంతర్గాం, గోలివాడ, గోదావరి పరివాహక ప్రాంతంలో ఇసుక రీచ్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ రీచ్‌ల వల్ల ప్రభుత్వానికి రాయల్టీ కట్టకుండా ఆన్‌లైన్ బుకింగ్ చేయకుండా రాత్రింభవళ్లు యథేచ్ఛగా ఈ దందా నడవటం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుంది.

## విద్యార్థులకు సైన్స్‌పై

# అవగాహన కలుగుతుంది

16లో...



## అయ్యప్ప భక్తుల సేవలో...

– మహా అన్నదాత రాచ విద్యాసాగర్ గురుస్వామి

– హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో మహా అన్నదానం 2లో...

## వివేకానందుని ఆలోచనలు

# దేశాభివృద్ధికి నాంది

– వివేకానందుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలి

– మాజీ మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు

16 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** స్వామి వివేకానంద ఆలోచన విధానమే దేశానికి మార్గదర్శకం అని మాజీ కేంద్రమంత్రి,మహా రాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు అన్నారు. ఏబీవీపి 41వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా శనివారం గౌరీజీ యువ పురస్కార్ అవార్డు ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# కేసీఆర్‌ది ఆబ్కారీ సర్కార్

మొదటి పేజీ తరువాయి...

గత 4ఏళ్లలో నోటిఫికేషన్లు ఇవ్వడమే తప్పా ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయడం చేతగాని దద్దమ్మ కేసీఆర్ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా సబ్సిడీలన్నీ బంద్ చేసి రైతుల ఉసురు తీసుకుంటున్నార్నారు. లక్ష కోట్ల దొంగ సారా దందా, పత్తాల దందాలతో కేసీఆర్ బిడ్డ రాష్ట్రం పరువు తీశారన్నారు. దొంగసారా, క్యాసనో దందా స్కాంలు చేసిన కేసీఆర్ బిడ్డను ఎందుకు అరెస్ట్ చేయకూడదన్నారు. కేసీఆర్ పాలనలో కుల వృత్తులన్నీ ధ్వంసమయ్యాయని, ఒక వర్గం వారే నిర్వహిస్తున్నారన్నారు. కరోన సమయంలో గల్ఫ్ నుండి హిందూ యువకులను తరలించి ఒక్కొక్కరికి రూ. 15నుండి 20వేలు వసూలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఒక వర్గం వారికి ఉచితంగా బాదం, పిస్తాలు పెట్టి పోషించారన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలో ఎంతో మంది ఎమ్మెల్లేకు సీయం అయ్యే అర్హత ఉన్నప్పటికీ కేసీఆర్ మాత్రం తన కొడుకును సీయం చేసేందుకు సిద్ధమై వారందరినీ అవమానపరస్తున్నార్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్య అందించడంతో పాటూ ఇల్లు లేని పేదలందరికీ పక్కా ఇండ్లు కట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే యెండాల లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు సురభి నవీన్, జెఎన్.వెంకట్, సునీతలతో పాటూ బీజేపీ ప్రజాప్రతినిధులు నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**మండలంలో...: బీజేపీకి అవకాశం ఇస్తే పేదోళ్ల రాజ్యం తీసుకువస్తాం : ఎంపీ బండి సంజయ్**

కోరుట్ల రూరల్ : బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు విచ్చేసిన ఇతర రాష్ట్రాల నేతలంత ఫ్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ గాళ్లేనని, బీజేపీకి అవకాశం ఇస్తే పేదోళ్ల రాజ్యం తీసుకువస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అన్నారు. 5వ విడుత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా శనివారం కోరుట్ల మండలంలోని యూసుఫ్‌నగర్, అయిలాపూర్, కిసాన్‌రావుపల్లె, కోరుట్ల పట్టణంతో పాటూ వెంకటాపూర్‌లో ఎంపీ సంజయ్ పాదయాత్ర సుమారు 13.5కిలోమీటర్లు కొనసాగింది. శుక్రవారం రాత్రి యూసుఫ్‌నగర్‌లో బస ఏర్పాటు చేయగా ఉదయం నుండి రాత్రి వరకు పాదయాత్ర కొనసాగి వెంకటాపూర్ వరకు చేరుకోగా వెంకటాపూర్ సభ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావ కార్యక్రమం టీఆర్ఎస్ సంతాప సభల ఉందని ఎద్దేవా చేశారు. లక్ష కోటల దొంగసారా దందా చేసి కేసీఆర్ బిడ్డను చూసి దేశమంతా



నవ్వుతుందని, తెలంగాణ ఆడబిడ్డలు తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. బిడ్డను అరెస్ట చేస్తారనే భయంతో తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి లబ్దిపొందుతున్నారన్నారు. తెలంగాణలో కేసీఆర్ చెల్లఇన రూపాయని, ఆయన ముఖం చేసి ఓట్లేసే రోజులు పోయాయన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాడని, కేసీఆర్ దేశ పర్యటనల పేరుతో అటేపోతాడన్నారు. గత సంవత్సరం నుండి పేదోళ్ల కష్టాలు, బాధలు తెలుసుకునేందుకు ఈ పాదయాత్ర చేస్తున్నానని, పాదయాత్రలో తెలుసుకున్న అంశాలను బీజేపీ మానిఫెస్టోలో పెడుతామన్నారు. వేములవాడ ఆలయానికి రూ. 100కోట్లు, బాసరకు రూ. 120కోటు ్ల ప్రకటించిన కేసీఆర్ ఒక్క రూపాయి అయినా విడుదల చేశారని, ఇప్పుడు కొండగట్టుకు రూ. 100కోట్లు అనడం హాస్యాస్పదమన్నారు. కొండగట్టుకు ఇంతవరకు పోనీ కేసీఆర్ అక్కడే కూర్చి వేసుకొని 100కోట్ల పనులు చేయిస్తాడని ప్రశ్నించరు. కేసీఆర్ సభకు గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను తరలించడంతో పాటూ వారితో కూర్చీలు మోయించడం సహా పనులు చేయించారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని రూ.5లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారని, పంజాబ్‌లో రైతులకు కేసీఆర్ ఇచ్చి చెక్కులు చెల్లని పరిస్థితిదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని, ప్రధాని మోదీ ఇస్తున్న నిధులతో కేసీఆర్ తన పోటో పెట్టుకొని ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. దళితబందు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి ఇవ్వడానికి మాత్రం పైసలుండవని, దోచుకోవడానికి పైసలుంటాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిష్టాపన మహోత్సవానికి ముస్తాబైన గుట్టమీది మల్లన్నస్వామి ఆలయం

మొదటి పేజీ తరువాయి...

గ్రామంలోని సంఘ సభ్యులతో పాటు గ్రామస్థులు, పలువురు దాతల సహకారంతో ఆలయంను అన్ని హంగులతో నిర్మించారు. ఈనెల 12న ఉత్సవ విగ్రహల శోభయాత్ర, పుణ్యహవచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, 13న నిత్య హోమం, జలదివాసం, 14న యంత్ర స్థాపన, విగ్రహ స్థాపన, పూర్ణహుతి, మహా అన్నదానం, 15న కళ్యాణం, బోనాలు, ఒగ్గు కథ, 16న అగ్ని గుండం, నాగవెల్లి తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఉత్సవ నిర్వహణ కమిటి సభ్యులు తెలిపారు.

**ప్రతిష్టాపన ఉత్సవాలను విజయవంతం చేయాలి : సర్పంచ్ అలిశెట్టి రవి, ఓబులాపూర్**



గ్రామంలోని పెరుక సంఘం, గ్రామస్థులు, దాతల సహకారంతో నిర్మించిన ఆలయంలో నిర్వహించే దేవత ప్రతిష్టాపన ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశాం. గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రతిష్టాపన ఉత్సవాలను విజయవంతం చేయాలి.

# అయ్యప్ప భక్తుల సేవలో...

మొదటి పేజీ తరువాయి...

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** కార్తీకమాసం వచ్చిందంటే అయ్యప్ప మాల వేసుకునే భక్తుల మృదయం పులకించిపోతుంది. మాల వేసుకున్న భక్తులంతా మండలం అంటే 41 రోజుల దీక్ష చేస్తూ నియమనిష్టలు పాటిస్తూ, భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించే కాలమిది. మాల ధరించిన ప్రతి స్వామి భక్తులు ప్రతి చిన్న పనిని వారే స్వయంగా చేసుకుంటున్నారు. ఎటువంటి తప్పిదం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. అన్నిటిని బాగానే చేస్తున్నప్పటికీ మధ్యాహ్నం భిక్ష(భోజనం) విషయంలో మాత్రం అయ్యప్ప స్వాములకు కష్టంగా మారింది. మాల వేసుకున్న వారిలో చాలా మంది ఉద్యోగులు, వ్యాపారస్తులు ఇలా వారి దైనందని తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. వారు మధ్యాహ్నం భిక్ష చేసేందుకు తమ ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి. అలా కుదరని భక్తుల కోసం ముఖ్యంగా సిరిసిల్ల పట్టణంలో గత 20 సంవత్సరాల క్రితం రాచ విద్యాసాగర్ గురుస్వామి ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టనంలోని ఆదర్శనగర్‌లో శబరిమల అయ్యప్ప స్వామికి హరిహరపుత్ర అయ్యప్ప దేవస్థానంను భక్తుల ప్రతి ఇంటిఇంటికి తిరుగుతూ విరాళాలతో నిర్మాణం చేశారు. ప్రతి సంవత్సరం హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవస్థానంలో దేవాలయం ఫౌండర్ మరియు చైర్మన్ రాచ విద్యాసాగర్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా అన్నదానం జరుగుతుంది. ప్రతి సంవత్సరం నవంబర్ 16 నుండి జనవరి 14 మకరజ్యోతి వరకు మహా అన్నదానం నిర్వహిస్తారు. ప్రతిరోజు మాల ధరించిన అయ్యప్ప స్వాములు అన్నదానానికి 400 మంది భక్తులు మహా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరిస్తారు. ఈ మహా అన్నదానానికి ఉద్యోగులు, వ్యాపారస్తులు, ప్రజలు వారికి తోచిన విధంగా మహా అన్నదానానికి విరాళాలు ఇస్తున్నారు. మహాన్నదానానికి ఇంకా విరాళాలు సరిపోవడం లేదని, మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆపకుండా నిర్వహించడంతో ట్రస్టు అప్పుల్లో కూరుకుపోయిందని దేవాలయం నిర్వాహకులు పేర్కొన్నారు. ఇంకా భక్తులు ముందుకు వచ్చి విరాళాలు ఇస్తే మహా అన్నదానాన్ని వైభవంగా కొనసాగిస్తామని తెలిపారు. సిరిసిల్ల హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవస్థానానికి, అయ్యప్ప అన్నదాన సేవా సమితి పేరున భక్తులు బ్యాంకు చెక్కుల ద్వారా విరాళాలు అందించిన వారికి 12ఎ, 80జి కింద ఇన్‌కమ్ ట్యాక్స్‌లో ప్రభుత్వం నుంచి పన్ను మినహాయింపు కూడా వస్తుంది. ఒకప్పుడు మాల ధరించిన అయ్యప్ప భక్తులు బృందాలుగా ఏర్పడి రోజు ఒకరి ఇంట్లో అయ్యప్ప పడిపూజలు నిర్వహించి అక్కడే భిక్ష చేసేవారు. అప్పుడు ఎవరు చెఇప్పనా చేస్తుండేవారు. విధిగా పూజలో పాల్గొనేవారు. కాలక్రమంలో వృత్తులరీత్యా సామూహిక పూజలు తగ్గాయి. భక్తుల సంఖ్య పెరగడంతో ప్రత్యేక భోజన హోటళ్లు మహానగరంలో, పెద్ద పెద్ద పట్టణాల్లో వెలిశాయి. అయినా చాలామంది అయ్యప్ప భక్తులు అలాంటి చోటుకు వెళ్లేందుకు సంశయపడతారు. వీటన్నింటిని గుర్తించిన రాచ విద్యాసాగర్ గురు స్వామి భక్తులకు ఉచితంగా మధ్యాహ్న (భిక్ష) భోజనాలను అందించేందుకు అయ్యప్ప స్వామి ముందుకు వచ్చారు. ఈ భిక్షకు సిరిసిల్ల ప్రాంతంలోని భక్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే అయ్యప్ప స్వాములు కూడా ప్రతినిత్యం భిక్ష చేస్తారు. ఇందుకు పవిత్రంగా ఉండే హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయాన్ని వేదికగా చేసుకున్నారు.



# రామగుండంలో అక్రమ ఇసుక దందా

మొదటి పేజీ తరువాయి...

ఈ విషయంపై సంబంధిత మైనింగ్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు, అడిషనల్ కలెక్టర్‌కు, ఆర్డీఓకు, తహాశీల్దార్‌కు ఫిర్యాదులు చేసిన ఎలాంటి ఫలితం లేదని ట్రాక్టర్ యాజమానులు వాపోతున్నారు. ప్రభుత్వం ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఈ అక్రమ దందాను అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గోదావరిఖని పట్టణంలోని దాదాపు మూడు వందల మంది ట్రాక్టర్ ఓనర్లకు ఈ ఇసుక ఆన్‌లైన్ ద్వారా బుక్ చేయకపోవడంతో తీవ్ర నష్టం జరుగుతుందని వారు తెలిపారు. గోదావరిఖని పట్టణంలోని ట్రాక్టర్ యాజమానులు గతంలో కూడా అక్రమంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీసులకు అప్పగించిన నామమాత్రము ఫైన్లు చెల్లించి వదిలి పెడుతున్నారని, ఇదేమి అన్యాయం అడిగితే రాజకీయ ఒత్తిళ్లు బాగా అవుతున్నాయని వారు బహిరంగంగా చెబుతున్నారు. ఒక ఇసుక రీచ్ నుంచి గోదావరిఖనికి తీసుకు రావడానికి 700 రూపాయలు రాయల్టీ చెల్లించి గోదావరిఖనికి ఇసుకను తీసుకు వస్తారు. ఈ ఆన్‌లైన్ ప్రకారం బుక్ చేయకపోవడం వల్ల అక్కడ కొంత మంది అక్రమ దారులు ఆ ఇసుక మేటలపై పెత్తన చెలాయిస్తున్నారని వారు ఆరోపించారు. గోదావరిఖని ప్రాంతానికి చెందిన దాదాపు 40 నుంచి 50 ట్రాక్టర్లు ప్రతి రోజూ ఒక్కొక్క ట్రాక్టర్ మూడు మూడు ట్రిప్పులు చేస్తుందని, ఆన్‌లైన్ నిలిచిపోవడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయని వారు తెలిపారు. ఆన్‌లైన్ పద్ధతి ఉన్నా కూడా రాత్రికి రాత్రే గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యాజమానులు ఇసుకను తరలించి ఇసుక కుప్పలు పోస్తున్నారని తెలిపారు. ఆ ఇసుక కుప్పలను రోజంతా యథేచ్ఛగా తరలిస్తున్న ఆ ఇసుకకు సంబంధించి రాయల్టీ చెల్లించారా అని అడిగే అధికారులు కూడా లేదని తెలుస్తోంది. ఇలా నిరంతరం అక్రమ దందా జరగడం వల్ల ఇందుకు సంబంధించి రాజకీయ నాయకుల అండదండలున్నాయని తెలుస్తోంది. సంబంధిత ఆర్డీఓ గానీ, తహశీల్దార్ కానీ, మైనింగ్ అధికారులు గానీ వారిపై నిఘా ఉంచితే ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఉంటుందని అంటున్నారు. అయితే ఈ అక్రమ ఇసుక ట్రిప్పులు తరలించే వారిని గతంలో పోలీసులకు పట్టించినా వారి నుంచి నామమాత్రపు అపరాధ రుసుము చెల్లించుకొని వారిని వదిలి పెడుతున్నారు. ఇలా చేయడం వల్ల గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని ట్రాక్టర్ యాజమానులకు తీవ్ర నష్టం జరుగుతుందని, కొన్ని నెలలుగా ఈ తంతు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. మైనింగ్ అధికారులు ఈ తంతంగాన్ని చూస్తూ కూడా ఎలాంటి స్పందన లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఆన్‌లైన్ ద్వారా కాకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన ట్రాక్టర్‌కు మొదటి సారి అయిదు వేల రూపాయలు, రెండవ సారి దొరికితే 25వేలు జరిమానా విధించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వారికి కేవలం 1500 రూపాయల జరిమానా తీసుకొని పంపిస్తున్నారు. అవి కూడా కొన్ని మాత్రమే చేస్తున్నారు. గోదావరిఖనికి ఇసుకను అక్రమంగా తరలించకూడదని, ఒక్కో ట్రాక్టర్ యాజమాని నుంచి ఒక్కో ట్రాక్టర్‌కు 25వేల రూపాయల చొప్పన డిపాజిట్ తీసుకున్నారు. దాదాపు ఇలా 300 నుంచి 400 ట్రాక్టర్ల వరకు ఒక్కో ట్రాక్టర్ నుంచి 25వేల రూపాయలు వసూలు చేశారు. ఈ సొమ్మును సొసైటీ పేరుతో ఆర్డీఓ ఆధీనంలో ఉంటుంది. ఇసుక అక్రమంగా తరలిస్తే మైనింగ్ అధికారులు కేసు రిజిస్టర్ చేస్తే వీరి డిపాజిట్ జప్తు చేసుకుంటారు. ఈ నిబంధనలను ఇసుక రీచులున్న పరిసర గ్రామాల ట్రాక్టర్లకు వర్తించడం లేదని వారు వాపోయారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ ఇసుక ట్రాక్టర్ అయిన అక్రమంగా తరలిస్తున్నట్లు నిరూపణ అయితే చట్ట ప్రకారం వారి నుంచి పెనాల్టీ జమా చేసి జరిమానా విధించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఉన్నత అధికారులు కల్పించుకొని అక్రమ దందాను అరికట్టాలి - మహంకాళి స్వామి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్**

రామగుండం ప్రాంతంలోని గోదావరి నుంచి ప్రతి రోజూ వందల ట్రాక్టర్ల ఇసుక గోదావరిఖని అక్రమంగా తరలిస్తుంటే అధికారులు కళ్లు మూసుకున్నట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉన్నత స్థాయి మైనింగ్ అధికారులు సంబంధిత రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులు కలుగజేసుకొని అక్రమ దందాను ఆపి ప్రభుత్వ ఆదాయానికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం అంతటికి కూడా రామగుండం ప్రజాప్రతినిధే కారణమని ఆయన ఆరోపించారు. లేకపోతే వెంటనే అధికారులను నిలబెట్టి అక్రమ దందాను కొనసాగకుండా అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.





# ప్రభుత్వ రంగ సంస్థల ఉనికి లేకుండా కార్యాచరణ

**- గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



కేంద్రంలోని మోడీ సర్కారు ప్రభుత్వ రంగ సంస్థల ఉనికి లేకుండా కార్యాచరణ చేపట్టిందని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సింగరేణి పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ఎండి.మునీర్ అధ్యక్షతన జరిగింది. ఇందులో సింగరేణి గుర్తింపు యూనియన్ టిబిజికెఎస్, జాతీయ కార్మిక సంఘాలు ఎఐటియుసి, హెచ్ఎంఎస్, ఐఎన్‌టియుసి, బిఎంఎస్, సిఐటియు విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు, తెలంగాణ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా కేంద్రం తలపెట్టిన బొగ్గు బ్లాక్‌ల వేలం ప్రక్రియను అడ్డుకోవాలని కార్మిక సంఘాల నాయకులు ఈ సందర్భంగా ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు చేశారు. సమావేశంలో గుర్తింపు సంఘం నాయకులు మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య, జాతీయ సంఘాల నాయకులు వి.సీతా రామయ్య, రియాజ్ అహ్మద్, జనక్ ప్రసాద్, తుమ్మల రాజారెడ్డి, యాదగిరి సత్తయ్య, విప్లవ కార్మిక సంఘాల నాయకులు టి.శ్రీనివాస్, జి.రా ములు, ఈ.రాజేందర్, ఉద్యోగ సంఘం నాయకులు గట్టయ్య, అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు రాంమ్మూర్తి, పర్లపల్లి రవి, జెవి రాజు, కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ ఉన్నారు.

## టిడిపి రామగుండం నియోజక వర్గ అడ్‌హాక్ కమిటీ నియామకం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



టిడిపి రామగుండం నియోజక వర్గ అడ్‌హాక్ కమిటీ నియామకం జరిగింది. గోదావరిఖని గాంధీనగర్‌లోని టిడిపి, టిఎన్‌టియుసి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు సంజయ్ కుమార్ సభ్యుల వివరాలను ఈ సందర్భంగా తెలిపారు. కన్వీనర్‌గా పెద్దపల్లి సత్యనారాయణ, సభ్యులుగా నిమ్మకాయల ఏడుకొండలు, ఏలేశ్వరం చంద్రమౌళి, కోటగిరి పాపయ్య, గుండబోయిన ఓదెలు, సంగెం రాజు, కళావతి, అంకిరెడ్డి, కొండి శ్రీనివాస్‌లను నియమించినట్లు తెలిపారు. నియోజక వర్గంలోని మూడు మండలాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, పూర్తి స్థాయి గ్రామ, డివిజన్ కమిటీలను నియమిస్తారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇందుకు సహకరించాలని కోరారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు నియమితులయ్యారు. ఎఐసిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నూతన కమిటీనని ప్రకటించింది. ఎఐసిసి ఆదేశాల మేరకు కమిటీ ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును నియమించారు. తనపై నమ్మకంతో ఈ పదవీ అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి, టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డికి, సహకరించిన మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే, ఎఐసిసి సెక్రటరీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా విజయ రమణా రావు కృతజ్ఞతలు తెలిపారు.

## టిబిజికెఎస్ అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



టిబిజికెఎస్ ఆర్జీ 2 ఓసిపి 3 ప్రాజెక్ట్ సెక్రటరీగా కొంగర రవీందర్ నియమితులైన సందర్భంగా ఆయన యూనియన్ అధ్యక్షులు బి.వెంకట్రావ్‌ను మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అంద జేశారు. తనను నియమించినందుకు ఈ సందర్భగా కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నాయకులు బదావత్ శంకర్ నాయక్, ఎట్టం క్రిష్ణ, రావుల భానాకర్, ఎండి.అక్రం, చేరాలు తదితరులున్నారు.

## సిఐటియూ రాష్ట్ర స్థాయి 4వ మహాసభలను విజయవంతం చేయాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*




సిఐటియి రాష్ట్ర స్థాయి మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యాదర్శి కోడం రమణ అన్నారు. శనివారం సిఐటియి కార్యాలయంలో వాల్‌పోస్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం అనేక ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సిఐటియి అని అన్నారు. ఈ నెల 21,23 వరకు జరిగే 4వ మహాసభలను కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. మహాసభలకు ముఖ్యఅతిథి కేరళ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివన్ కుట్టి హాజరవుతారని అన్నారు. దోపిడి లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా 1970 మే 30న సిఐటియి ఆవిర్భావించడం జరిగిందన్నారు. పోరాటలను సమీక్షించుకొని రాబోయే రోజుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలు కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై చర్చించి డిమాండ్లును రుపొందించి భవిషత్యు ఉద్యమ పోరాట కార్యచరణ రుపొందించుకొని నూతన కమిటి ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియి జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, మూషం రమేష్, మోర అజయ్, అన్నల్దాస్ గణేష్, పద్మ పాల్గొన్నారు.

## రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు జిల్లా మహాసభలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*




రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్టీపీసీ ఏరియా కేంద్రంగా సిఐటియు జిల్లా మూడవ మహాసభలు శనివారం ప్రారంభం అయ్యాయి. ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ నెంబర్ 2 నుంచి వందలాది నాయకులు, కార్మికులు భారీ ర్యాలీ చేపట్టారు. ర్యాలీగా రాజీవ్ రహదారి నుంచి ఎన్టీపీసీలోని టివి గార్డెన్స్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో మహిళలు భారీ ఎత్తున కోలాటాల ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం టివి గార్డెన్స్‌లో మహాసభను చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశించి తన ప్రసంగాన్ని వినిపించారు. సభాధ్యక్షులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి వ్యవహరించారు. అతిథులుగా సిఐటియు రాష్ట్ర కార్యదరి భూపాల్, బి.మధు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి పాల్గొన్నారు. సభలో నాయకులు ఎ.ముత్యం రావు, ఎన్.బిక్షపతి, నాంసాని శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, జ్యోతి, ఎం.రామాచారి, మెండే శ్రీనివాస్, డి.కొమురయ్య, బి.వనజారాణి, బత్తిని సంతోష్, అంజయ్య, వందల సంఖ్యలో నాయకులు, కారి ్మకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## కాకతీయ స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త*



కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. శనివారం కరీంనగర్ కట్టరాంపుర్ కాకతీయ స్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మద నర్స న్న,రిషి స్కూల్స్ చైర్మన్ కామారపు చెన్నప్ప,కరీంనగర్ అజెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహ్మాన్‌లు హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. ప్రస్తుత రోజుల్లో జంక్ ఫుడ్ పిల్లలు ఎక్కువగా తీసుకుంటున్నారని పాఠశాల కరస్పాండెంట్ క్రాంతి కుమార్ అన్నారు. హోమ్ ఫుడ్,ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలను ప్రదర్శించి,ఈ వంటకాల్లో ఉండే ప్రోటీన్స్,న్యూట్రిన్స్,విటమిన్స్ గురించి సందర్శకులకు వివరించడం జరిగిందన్నారు. మొత్తం 250 రకాల వంటకాలను,ప్రదర్శించినట్లు తెలిపారు. చదువుతో పాటు స్పోర్ట్స్ విషయాల్లో కూడా విద్యార్థులు సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డి.శివకుమార్,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణిలోని క్రీడాకారులను పోత్సహించడమే లక్ష్యం-జైనుల్లావుద్దిన్

*రామగిరి, డిసెంబర్10, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థలోని క్రీడాకారులను పోత్సహించడమే లక్ష్యంగా యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధతో ముందుకెళ్తుందని ఆర్జీ3 ఏరియా సర్వే అధికారి జైనుల్లావుద్దిన్ శనివారం అన్నారు. వివరాల్లోకి ప్రాంతీయ స్థాయి బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, ఫవర్ లిఫ్టింగ్ పోటీలను మండలంలోని సింగరేణి సంస్థలోని కార్మికులకు రాణి రుద్రమదేవిక్రీడా ప్రాంగణంలోని సిఈఆర్ క్లబ్‌లో నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరైనా ఏరియా సర్వే అధికారి జైనుల్లావుద్దిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలోని కార్మిక క్రీడాకారులకు యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధతో వారికి అన్ని విధాలుగా వసతులను కల్పింస్తుందన్నారు. ఈ అవకాశాలను సంస్థలోని క్రీడాకారులు వినియోగించుకుంటూ కోలిండియా స్థాయిలో పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంఆర్ తెలంగాణ టైటిల్ సాధించిన సింగరేణియుడు శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఆనంద్, సురేష్, సమ్మయ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్ గౌరవ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, బెక్కం రవి, ప్రసాద్, శ్రీనివాస్, నాగరజు, శేషగిరి, శంకర్, తదితరులున్నారు.

## పౌష్టికాహారం పంపిణీ చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాల మైదానంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోలీసు ఉద్యోగాల కోసం కసరత్తు చేస్తున్న 300 మంది యువతీ, యువకులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లా మనోహర్ రెడ్డి పౌష్టికాహారాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులున్నారు.

# మహిళల విద్యతోనే కుటుంబం, సమాజం బాగుపడుతుంది

**- భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మహిళలు చదువుకుంటే వారి కుటుంబంతో పాటు సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని భూపాపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి అన్నారు. శనివారం మంథని మండలం గుంజపడుగు గ్రామంలో సావి త్రిబాయి పూలే జన్మదినోత్సవాని పురస్కరించుకుని పుట్టలింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా చైతన్య సదస్సులోఆమె ముఖ్యఅథితిగా పాల్గొని మాట్లాడారు. ఆనాడు బహు జనులు అనేక విధాలుగా అణిచి వేయ బడ్డారనని అలాంటి సమయంలో మహానీయులు మన భవిష్యత్తు తరాల కోసం పోరాటం చేసి ప్రాణత్యాగాలు చేశారని ఆమె అన్నారు. ముఖ్యంగా సావిత్రిబాయి పూలే చేసిన కృషి మరువ లేని దన్నారు. మహిళలు చదువుకోవద్దు అనే అంక్షలు ఉన్న సమయంలో జ్యోతి రావుపూలే తీసుకున్న నిర్ణయం నేడు మహిళా లోకానికి మార్గదర్శకమైందన్నారు. కాగా ఎంతో మంది మహిళలు అందరిక్షంలోకి అడుగుపెట్టినను నేడు మహిళలు ఇంకా రాజకీయాల్లోకి రావటానికి ధైర్యం చేయటం లేదన్నారు. మహిళలు చదువుకుంటే ఇంటితో పాటు సమాజం అభివృద్ధి చెందు తుందన్నారు. అనాటి ఈ నాటి వరకు బ్రాహ్మణ అదిపత్య పాలనతో బడుగు బలహీన వర్గాల ప్రజలు అన్ని విధాలుగా అణిచి వేయబడు తునా ్నరని ఆమె అన్నారు. మహనీయుల చరిత్రను తెలుసు కునే విధంగా మంథని పట్టణంలో అడుగడుగునా మహానీయుల విగ్రహాలను పుట్ట మదు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరి గిందన్నారు. మహనియుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలనే సంకల్పంతో నెలరోజుల పాటు మహిళా మాసోత్సవాలను నిరవ్రహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మహిళా నాయకురాళ్లు ఒదెమ్మ, బుద్దార్థి రాణితో పాటు

## అచీవర్స్ స్కూల్‌లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ఆవిష్కార్ డే,మైజూడే పేరిట విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం కరీంనగర్ కోతిరాంపూర్ అచివర్స్ స్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ పల్లవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ రకాల జంతువుల వేషధారణలతో అలరించారు. అటవీ సంరక్షణ,జంతు సంరక్షణ వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందనీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రైమరీ విద్యార్థులు జీర్ణవ్యవస్థ,సౌర కుటుంబం,విటమినులు వాటి ప్రాధాన్యత,పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించినట్లు వెల్లడించారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను,ఆలోచనలను వెలకితీయడానికి ఈ కార్యక్రమాని నిర్వహించినట్లు తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ పల్లవి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్సు,వివిధ అంశములపై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఆవిష్కార్ డే,మై జూడేను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారమితలో ఐడిఎల్ స్పోర్ట్స్ డే వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



విద్యార్థులు చదువుతో పాటు,క్రీడల్లో ముందుండాలని పారమిత విద్యా సంస్థల చైర్మన్ ప్రసాద్ రావు తెలిపారు. శనివారం నగరంలోని మంకమ్మతోట పారమిత పాఠశాలలో ఐడిఎల్ స్పోర్ట్స్ డే వేడుకలను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు మాట్లాడుతూ అన్ని రంగాల్లో విద్యార్థులు ముందుండాలని అన్నారు. ఈ వేడుకల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ క్రీడా విన్యాసాలు,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబించే విధంగా బతుకమ్మ వేడుకలను,బోనాల పండుగను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య,పాఠశాల డైరెక్టర్ హనుమాంత్ రావు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బొమ్మనపల్లిలో వరినాట్లకు పశ్చిమ బెంగాల్ వలస కూలీలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో బీహార్, ఛత్తీస్‌గడ్, పశ్చిమ బెంగాల్ నుండి కూలీలు, హమాలీలు, సిమెంట్ తాపి మేస్త్రీలు వలస వస్తున్నారు. వరి నాట్లు, వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో హమాలీలుగా, బిల్డింగ్ నిర్మాణ పనుల్లో కూలీలుగా, తాపీ మేస్త్రీలుగా పనులు చేస్తున్నారు. చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని ఓ రైతు పశ్చిమ బెంగాల్ నుండి వచ్చిన వలస కూలీలతో శనివారం రోజున వరి నాటు వేయించారు. వలస కూలీల వేతనరేట్లు ఇక్కడి కూలీలతో పోల్చితే చాలా తక్కువ రేట్లకే వారు ఇతర రాష్ట్రాల నుండి వస్తున్నారని, అందుకే వాళ్ళతో వరి నాట్లు వేయించడం సులభతరంగా ఉన్నదని, ఎవరికైనా వలస కూలీలతో అవసరం ఉంటే తమను సంప్రదించవచ్చని సోషల్ మీడియాలో మేసేజ్‌లు పెడుతున్నారు. మొన్నటికి మొన్న చిగురుమామిడి మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో బస్తాలు మోయటానికి ఇక్కడి హమాలీల చార్జీలు ఎక్కువగా ఉన్నా యనే నెపంతో బీహార్ కూలీలను రప్పించి వారితో పనులు చేయించు కున్నట్లు తెలిసింది. ఇలా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వలస కూలీల సంఖ్య మన తెలంగాణ రాష్ట్రంలో పెరిగితే భవిష్యత్‌లో మన ప్రాంత కూలీల పరిస్థితి ఏమిటని ఆర్థిక విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడి రోజు వారి కూలీ పనులతో జీవించే వారికి వలస కూలీలతో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పేద కుటుంభానికి ఆర్థిక సహాయం

పెగడపల్లి - ప్రభాతవార్త :



పేద కుటుంబాన్ని గుర్తించి ఆర్థిక సహాయం చేయటం ఇప్పుడు ఉన్న సమాజంలో చాలా తక్కువ. మండలంలోని సుద్ద పల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ అంజ య్య కుటుంబ పరిస్థితి తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.10 వేయిలు ఆర్థిక సహాయం శనివారం అంజయ్యకు అందజేశారు. కాంగ్రెస్ నాయకుడు శ్రీరాం అంజయ్య రెక్కాడితే కాని డొక్కాడే కుటుంబం. పేద కుటుంభానికి అంజయ్య భార్య ఆనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో శస్త్ర చికిత్స జరిగింది. ఆసుసత్రిలో బిల్లులు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న అంజయ్య కుటుంభానికి కాంగ్రెస్ నాయకులు కొంత ఆర్థిక సహాయం అందించి వారి కుటుంభానికి ధైర్యాన్ని నింపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, నాయకులు తడగొండ రాజు, తోట మల్లేశం, సురకంటి సత్తిరెడ్డి, జితేంధర్ గౌడ్, ములుక రాజేశం తదితరులు ఉన్నారు.

## కోరుట్ల వార్త

# నూతన జంటను ఆశీర్వదించిన జడ్పీచైర్మన్ పుట్ట మధు దంపతులు

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రెస్‌క్లబ్ అద్యక్షుడు అంకరి కుమార్-పద్మజ కుమార్తె అనూష-సాయికుమార్‌ల వివాహానిని శనివారం హాజరైన జడ్పీచైర్మన్ పుట్ట మధు, మున్సిపల్‌చైర్‌పర్సన్ పుట్ట శైలజ నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టణంలోని ఎస్‌ఎల్‌బి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ వివాహా వేడుకలో వారు పాల్గొన్నారు. క్రిస్టియన్ సంప్రదాయంలో జరిగిన ఈ వివాహాంలో పాల్గొని నూతన దంపతులను వివిధ చర్చిల ఫాస్టర్లతో పాటు వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వర్షసూచన నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని రూరల్ - ప్రభాతవార్త



తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నం దున రైతులు ధాన్యం కొనుగొలు కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సూచించారు. శనివారం మండలంలోని గుంజపడుగు గ్రామంలోని సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాటా ్లడుతూ వాతావర్ణశాఖ సూచన మేరకు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిలువలు ఉన్నరైతులు ధాన్యం కుప్పలపైన టార్పలిన్లు కప్పి ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా కొనుగోలు చేసిన ధాన్యాని వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని సెంటర్ ఇంఛార్జీలకు సూచించారు. ఇంతవరకు 34సెంటర్ల ద్వార 1.16లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయటం జరిగిందన్నారు. కొనుగోలు చేసినధాన్యాన్ని ఎప ్పటికప్పుడు ట్యాప్‌లో నమోదు చేయటం జరుగుతుందన్నారు

## వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి

**-హర్షం వ్యక్తం చేసిన రైతులు**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం వెంట్రా వుపేట గ్రామంలో ఏర్పా టు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు పూర్తి చేసు కున్నట్లు సర్పంచ్ మంతెన సంతోష్ తెలిపారు. ఈ సంద ర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రంలో శనివారం వరకు పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో 20 రోజులుగా చేపట్టిన కొనుగోళ్లలో 12 వేల క్వింటాళ్ల ధాన్యం సేకరించామన్నారు. వాటిని మిల్లర్లకు తరలించడంతో రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. తమ కొనుగోళ్లకు సహకరించిన రైతులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంటన ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మేకల భూమయ్య, వార్డు సభ్యులు, హామాలి కార్మికులు,రైతులు ఉన్నారు.

# జగిత్యాల వార్త

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**సమస్యలను సుమోటోగా తీసుకొని బాధితులకు అండగా నిలిచాం**

**ఎస్హెచ్ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రావు వెల్లడి**

**జగిత్యాలలో ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా జాతీయ మానవ హక్కుల మండలి పనిచేస్తుందని ఎస్హెచ్ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు అన్నారు.జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమం జగిత్యాల శివారులో గల సూర్య గ్లోబల్ హైస్కూల్‌లో నిర్వహించగా ముఖ్య అతిథిగా శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10న ప్రపంచ మానవ హక్కుల ప్రకటనను ప్రకటించిందని తెలిపారు. అన్ని చట్టపరమైన అంశాల్లో, సాంస్కృతిక వ్యవహారాల్లో వేర్వేరు నేపథ్యాలున్న ప్రపంచ దేశాల ప్రతినిధులు రెండు సంవత్సరాల పాటు అధ్యయనం చేసి ఈ మానవ హక్కుల ప్రకటనను రూపొందించారనీ వివరించారు .జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ,ఏ విధమైన వివక్షకు గురికాకుండా ఉండే హక్కు లతో పాటు చిత్ర హింసలు, క్రూరత్వం, వెట్టిచారికి, బానిసత్వం, మానవ అక్రమ రవాణా నుండి రక్షణ పొందే హక్కులు,మానవాళి స్వేచ్ఛగా జీవించుట హక్కు మొదలైన వాటిని మానవ హక్కులుగా ఐరాసా ప్రకటించిందని,శ్రీనివాస్ రావు వెల్లడించారు.ప్రతి ఒక్కరు ఎలాంటి వివక్ష లేకుండా ఈ హక్కు లను పొందుటకు,మానవ హక్కుల పరిరక్షణ కోసం 1993లో భారత ప్రభుత్వం చట్టం తీసుకువచ్చి జాతీయ మావన హక్కుల కమిషన్ ఏర్పాటు చేయడంతోనే రాష్ట్ర మావన హక్కుల కమీషన్‌లు కూడా రూపొందాయని చెప్పారు.గతంలో మా సంస్థ చాలా సమస్యలను సుమోటోగా తీసుకొని బాధితులకు అండగా నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడిందని శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు బాస మహేష్,జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం,కన్వీనర్ కొక్కుల ప్రభాకర్,జిల్లా ఉపాధ్యాక్షులు కొంద్ర బీమేష్,కోశాధికారి సంతోష్,గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ బోయినిపల్లి శ్రీధర్‌రావు,ప్రముఖ సామాజిక వేత్త ఎర్ర నరేష్, శరత్, పృథ్వీ,రాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

## వాల్మీకి ఆవాసాన్ని సందర్శించిన మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావు


*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలో గత 30 సంవత్సరాల నుండి సేవా భారతి ఆధ్వర్యంలో వాల్మీకి ఆవాసము నిర్వహించడం జరుగుతుంది.ఇందులో గ్రామీణ నిరుపేద విద్యార్థులు చదువుకోవడం జరుగుతుంది.ఆవాసంలో 43 మంది విద్యార్థులు ఉన్నారు.ఆవాసానికి శాశ్వత భవనం లేనందున సమాజంలోని అందరి సహకారంతో నూతన భవనాన్ని నిర్మించుకోవడం జరుగుతుంది.సిఎచ్ విద్యాసాగర్‌రావు(మహారాష్ట్ర గవర్నర్) మాట్లాడుతూ ఆవాసములో చదువుకొని అనేకమంది సమాజానికి ఆదర్శంగా ఉంటూ అనేకమంది వివిధ హోదాలలో స్థిరపడి సమాజానికి సేవ చేస్తునందుకు,ఆవాస కమిటీ సేవా భారతిని వారు అభినందించారు.నూతన భవన నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్,ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ దేవేంధర్,విభాగ్ సహ కార్యవాహ గోనే భూమయ్య,బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణరావు,ఆవాస కార్యదర్శి నందెల్లి మదన్‌మోహన్‌రావు,ఆవాస కమిటీ సభ్యులు సంపూర్ణ చారి,సాయి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్లలకు కుట్టు మిషన్ల పంపిణీ

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన చిట్యాల పల్లవి,చిట్యాల లావణ్య వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకున్న సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,వారి జీవన ఉపాధి గడవడమే కష్టంగా ఉండగా వారికి అండగా ఉండాలని ఇద్దరికీ కుట్టుమిషన్లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి,గ్రామ సర్పంచ్ కొక్కు లచ్చవ్వ,ఎంపిటిసి తూర్పటి లక్ష్మిరవి,టిఆర్ఎస్ మండల నాయకులు,నవ్వ అంజన్న,తెరాస నాయకులు కొక్కు అంజి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్తరెడ్డి, కొత్త నారాయణ,కొలగాని మల్లయ్య,తోకల శ్రీను,సాదాని చంద్రయ్య, మారం శంకరయ్య,కోల లక్ష్మినారాయణ,గోలి లక్ష్మణ్,గంగాధర గంగారం, చిట్యాల శాంత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ముఖ్యమంత్రి కెసిఆర్ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయగా నిధుల మంజూరుకు ఆలయ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్,డా.సంజయ్‌కుమార్ ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ కవితకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వ దించారు.

## మాల మహానాడు బీమారం మండల అధ్యక్షులుగా నరేష్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



మాల మహానాడు బీమారం మండల అధ్యక్షులుగా బక్కురి నరేష్‌ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి నియామక పత్రం అందజేశారు.జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లాలో మాల మహానాడు విస్తరణలో భాగంగా కొత్త మండలమైన బీమారంలో నరేష్‌ను నియమించడం జరిగిందని శ్రీహరి పేర్కొన్నారు.మాలల హక్కుల పరిరక్షణ కోసం మాల మహానాడు విస్తరణపై దృష్టి సారించాలని శ్రీహరి సూచించారు.తన నియామకానికి కృషి చేసిన శ్రీహరితో పాటు ప్రతి ఒక్కరికి నరేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల మహేష్,మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎడ్ల లక్ష్మి,మండల అధ్యక్షురాలు అటుకుల సులోచన,జిల్లా యువజన అధ్యక్షులు కోడిపెల్లి విష్ణు,భీమారం మండల ఉపాధ్యాక్షులు అజయ్,ప్రధాన కార్యదర్శి సుమన్, కార్యదర్శి రాజయ్య,కార్యవర్గ సభ్యులు దేవదాస్, రాజేంధర్, శంకర్, రాజయ్య, పలాస రాజలింగం పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు జర్నలిస్ట్

**ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక**

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో బండారి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడిన సమావేశంలో జగిత్యాల జిల్లా తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు జర్నలిస్టుల నూతన కార్యవర్గం నియమించడం జరిగింది.సలహాదారులుగా డిండిగాల శ్రీనివాస్‌గా పటేల్‌గా స్తంభం కాడి శ్రీనివాస్‌పటేల్ రాష్ట్ర కమిటీ మెంబర్గా కాశెట్టి రాంబాంబు పటేల్ అధ్యక్షులుగా చల్ల గంగన్న పటేల్,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రెంటం శంకర్‌పటేల్,ప్రధాన కార్యదర్శిగా సిపతి శ్రీనివాస్ పటేల్,ఉపాధ్యాక్షులు వంగల రమేష్ పటేల్,ఏనుగంటి రవి పటేల్,కోశాధికారిగా సంఘీ నవీన్ పటేల్,సంయుక్త కార్యదర్శిగా ఏనుగంటి రాజుపటేల్,నియమించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మున్నూరుకాపు జర్నలిస్టు సంక్షేమానికి ఐక్యతకు కృషి చేస్తానన్నారు.ఈ ఎన్నికకు సహకరించిన మున్నూరుకాపు జర్నలిస్టు పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం సలహాదారులు యోగేశ్వర్‌పటేల్,సింగిండి శంకర్‌పటేల్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,ఉపాద్యాక్షులు జగిత్యాల జిల్లా వివిధ మండలాల మున్నూరుకాపు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

*వెల్గటూర్,ప్రభాతవార్త :*



అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో శనివారం చోటుచేసుకుంది.ఎస్సై నరేష్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు గుల్లకోట గ్రామానికి చెందిన పల్లపు నర్సింహులు(40) ఈ సంవత్సరం జీవనోపాధికి దుబాయ్ వెళ్లాడు.అక్కడ సరిగా పనులు లేకపోవడంతో తిరిగి ఇంటికి చేరుకున్నాడు.ఈ క్రమంలో చేసిన అప్పులు పెరిగిపోయి,జీవనోపాధి లేక పోవడంతో నర్సింహులు తీవ్ర మనస్తాపానికి గురై శనివారం ఉదయం తన ఇంట్లో చీరతో ప్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడి భార్య పల్లపు సునీత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మిట్టపల్లి ఆదర్శ్

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



చిగురుమామిడి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి ఆదర్శ్‌ను నియమిస్తున్నట్లు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్ శనివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ప్రవీన్‌రెడ్డి, జిల్లా నాయకులు చిటుమల్ల రవీందర్, మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బోయిని సురేష్‌లకు ఆదర్శ్ కృతజ్ఞతలు తెలిపాడు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమిస్తున్న తనకు మండల యువజన బాధ్యతలు అప్పగించడం సంతోషకరంగా ఉన్నదని మిట్టపల్లి ఆదర్శ్ అంటున్నారు.



మెటుపల్లి వార్త

# ఎమ్మెల్యేను కల్వకుంట్లను కలిసిన మైనార్టీ అధ్యక్షుడు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావును ఇటీవల మెట్‌పల్లి మర్కాజి ఇంతెయాజీ కమిటి అధ్యక్షుడిగా ఎన్నికైన మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా సీనియర్ నాయకుడు షాకీర్ సిద్ధిక్‌తో కలిసి శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో కలిశారు. ఈ సందర భ్ంగా నూతనంగా ఎన్నికైన ఖుతుబోద్దిన్ పాషాను ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యేను వారు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో ముస్లిం మైనార్టీలకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని, ముస్లిం మైనార్టీల



సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. పట్టణంలో ముస్లిం మైనార్టీ వర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి అవుతాయని తెలిపారు. అనంతరం ఖుతుబోద్దిన్ పాషా మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే సంపూర్ణ సహకారంతో ముస్లిం మైనార్టీకలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. షాదీఖానా నిర్మాణం, ఊర్దూమీడియం పాఠశాల , ముస్లిం స్మశాన వాటిక అన్ని మసీద్‌ల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ షకీల్, సాదక్, అబ్దుల్ జావిద్, మహ్మద్ ఆజార్, రహామన్, ఇర్ఫాన్, నయిమ్, రహమాన్, ఎజాజ్, రహమోద్దిన్, ఉస్మాన్, సాజిద్, ఇలియాస్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ప్రాంగణ నియామకాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



శ్రీ చైతన్య కాలేజ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రముఖ బహుళ జాతి కంపెనీ సాఫ్ట్ స్వావ్ చేపట్టిన క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్‌ను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ.... బిటెక్, ఎంపిసి 2023 బ్యాచ్ విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి తమ విషయ పరిజ్ఞానం, సాంకేతిక, ఉద్యోగ సాధన నైపుణ్యాలు ప్రదర్శించి కళాశాలలోని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో నియామక పత్రాలు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సాఫ్ట్ స్వావ్ కంపెనీ ప్రతినిధి శర్మిత కంపెనీ ద్వారా నియామకాలు పొందిన వారు వార్షిక కనీస వేతనం 4 లక్షలతో ప్రారంభమై ప్రతిభ ఆధారంగా పలు అదనపు ఆకర్షణలు ఉంటాయని, ప్రస్తుత కాలంలో మంచి ఉద్యోగం సాధించాలంటే లెటెస్ట్ టెక్నాలజీ పైన అవగాహన కలిగి ఉండి, తరగతి గదిలో నేర్చుకున్న పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఉండాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.జి. వెంకటేశ్వర్లు, శ్రీ చైతన్య కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రతినిధులు జితిన్ కుమార్, వినయ్, ప్రశాంత్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓదెల మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుడి బర్త్‌డే హల్చల్

**- ఉపాధ్యాయుడి సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలి - ఎన్ఎస్‌యుఐ డిమాండ్**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ఓదెల మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు విద్యను బోధించి మంచి మార్గంలో నడవాలని చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఇలా విద్యాలయాల్లో బర్త్డేల పేరుతో ఇలా హల్చల్ చేస్తుంటే వీటిని చూసి విద్యార్థులు ఏం నేర్చుకుంటారు. ఓదెల మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఆదర్శంగా నిలబడాల్సిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు రమేష్ పాఠశాల సమయంలో విద్యార్థుల బోధనకు ఆటంకం కలిగే విధంగా తన జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించి హల్చల్ చేశారు. చదువుతున్న విద్యార్థులను పోగు చేసి బయట నుండి కొంత మంది మిత్రులను సైతం అధితులుగా పిలిపించుకుని పాఠశాల ఆవరణలో తన జన్మదిన వేడుకలను గొప్పగా చాటుకునే విధంగా పాఠశాల క్రమశిక్షణకు భంగం కలిగించే విధంగా వేడుకలు నిర్వహించారు. కొన్ని కేకులు వరుసగా పెట్టి పూల గనులకు ఉపయోగించి పాఠాలు నేర్చుకోవాల్సిన విద్యార్థులు కేరింతలు కేకల మధ్య ఇంగ్లీష్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలను నిర్వహించి హల్చల్ చేశారు. ప్రశాంతమైన వాతావరణాన్ని తీవ్ర భంగం కలిగించడమే కాకుండా పాఠశాల ఆవరణలో కేకలు, కేరింతలు పెట్టిన ఒరెత్తినా శబ్దాలతో పాఠశాల వాతావరణాన్ని భంగం కలిగించే రీతిలో వేడుకలు నిర్వహించిన తోటి ఉపాధ్యాయులు కానీ ఈ తతాంగాన్ని నివారించాల్సిన బాధ్యత కలిగిన పాఠశాల ప్రిన్సిపాల్ గాని నోరు మెదపకపోవడం గమన్హారం. ఇంత మంది విద్యార్థులతో ఇలా బర్త్లు చేసుకోవడం ఎంత వరకు సమంజసం, ప్రిన్సిపాల్ ఏం చేస్తున్నట్లు, సంబంధిత అధికారులు ఏం చేస్తున్నట్లు వీరిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు మార్క సతీష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో సిఐకి సన్మానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పలి ్ల పట్టణ నాలుగు రజక సంఘాల ఆధ్వర్యంలో నూతనం మెట్‌పల్లి సిఐగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన లక్ష్మినారాయణను ఆయన కార్యాలయంలో శనివారం శాలువ, పూలమాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీస్ వారి సహకారం ఎల్లవేళలా ఉంటుందని మాకు మీ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు సంఘాల అధ్యక్షులు వన్నెల శశి, వడ్నాల లక్ష్మణ్, హంసయ్య, వన్నెల సాయిలు, పుల్లూరు చిన్న నర్సయ్య, మైలారం లక్ష్మణ్, కలికోట వేణు, పుల్లూరి బుచ్చిరాజం, వన్నెల లక్ష్మణ్, వన్నెల రాము, వడ్నాల నర్సయ్య, పిప్పెర రాజ్‌కుమార్, పిప్పెర శేఖర్, పాల్గొన్నారు.

## దాడి చేసిన నిందితులపై పిడియాక్ట్, రౌడీషీట్ కేసులు నమోదు చేయాలి

**-డిఎస్పి రవీంధర్‌రెడ్డికి బిఎస్పి జిల్లా ఇంచార్జి వినతి**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బిఎస్పి నాయకుడిపై దాడి చేసిన నిందితులపై పిడి యాక్ట్, రౌడీషీట్ కేసులు నమోదు చేయాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి మద్దెల నారాయణ బిఎస్పి శ్రేణులతో కలిసి మెట్‌పల్లి డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి రవీంధర్‌రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఎస్పి జిల్లా ఇంచార్జి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల బిఎస్పి నాయకుడు, బహుజన వాది బొబ్బిలి గోపిపై కొందరు టిఆర్ఎస్ నాయకులు బట్టు శేఖర్, బత్తుల నరేష్, భరత్, విపుల్, వారి అనుచరులు దాదాపు 30మంది మద్యం తాగి దాడి చేశారాని వారిపై పిడి యాక్ట్, రౌడీషీట్ కేసులు నమోదు చేయాలని కోరారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలకు భంగం కల్గిస్తూ ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారాని భూకబ్జా చేస్తున్నారాని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు వారిని టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. లేని యెడల బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, నాయకులు బత్తుల లక్ష్మణ్, గోరుమంతుల ప్రభాకర్, కోల రాములు, సంపత్, నరేష్, కిషోర్, శేఖర్, శ్రీధర్, నవీన్, ప్రవీణ్, లక్ష్మినర్సయ్య, ఇత్వార్‌పేట్ లింగన్న, రాజన్న, నవీన్, బట్టు శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి సంజయ్ గురించి మాట్లాడే స్థాయి టిఆర్ఎస్ నాయకులకు లేదు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



పాదయాత్రలో భాగంగా బండి సంజయ్‌పై టిఆర్ఎస్ నాయకులు ప్రెస్‌మీట్ పెట్టడాన్ని ఖండిస్తూ బండి సంజయ్ గురించి మాట్లాడే స్థాయి టిఆర్ఎస్ నాయకులకు లేదని రాఘవపేట్ ఎంపిటిసి ఆరె రాజేంధర్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులకు ఎక్కడ ప్రెస్‌మీట్ పెట్టాలో తెలియదని ప్రెస్‌మీట్‌ను గ్రామ పంచాయితీలో పెట్టడం సరికాదన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టేందుకు గ్రామ పంచాయితీని టిఆర్ఎస్ నాయకులు హాల్‌గా ఉపయోగించడం సరికాదని ఇచ్చిన హామీలను మొదలు నెరవేర్చాలని ఒంటెద్దు పోకడలకు పోవద్దని టిఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. మరోసారి బండి సంజయ్ గురించి తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కిషన్ మోర్చా మండలాధ్యక్షుడు దేశెట్టి భూమేష్, నాయకులు దెశెట్టి కిరణ్, దేవేంధర్, నత్తి లక్ష్మణ్, గంగారెడ్డి, సత్తన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం

**-పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని ఆయ్యప్ప ఆలయం ఆధ్వర్యంలో అయ్యప్ప ఆరటు ట్ట ఉత్సవంను శనివారం వైభవంగా నిర్వహించారు. ఇట్టి ఆరట్టు ఉత్సవంలో భాగంగా అయ్యప్ప స్వామి మూలవిరాట్ విగ్రహంతో ఆలయం నుండి ర్యాలీగాబయల్దేరి వెళ్ళగా ఎమ్మెల్యే స్వగృహం వద్ద ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దేవి దంపతులు మంగళహారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే, భక్తులతో కలిసి ర్యాలీగా చెన్న కేశవనాథ స్వామి ఆలయం వద్దకు వెళ్ళి అక్కడ గల కోనేరులో అయ్యప్ప స్వామికి జలాభిషేకం, పంచామృతాభిషేకాం నిర్వహించారు. అనంతరం చక్రస్థాన నిర్వహించి చెన్నకేశవ నాథ సా ్వమి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా జిడికె 7ఎల్ఇపి

### - ఏర్పాట్లపై డైరెక్టర్ ఆపరేషన్స్ ఎస్.చంద్రశేఖర్ సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని జిడికె 7 ఎల్ఇపి భూగర భ గనిని పర్యాటకుల సందర్శన కోసం బొగ్గు ఉత్పత్తికి గని వద్ద నమూనాలు ఏర్పాటు చేసి, మ్యాన్ రైడింగ్ ద్వారా గనిలోనికి వెళ్లి అక్కడ పని స్థలాలను పరిశీలించి బొగ్గు ఉత్పత్తికి ఉద్యోగులు చేసే పనులు, ఉపరితలంలో వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తికి, బ్లాస్టింగ్ చేసే విధానం తెలియజేసేలా ఏర్పాట్లు చేయాలని డైరెక్టర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా రామగుండం రీజియన్‌లోని జిఎంతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించి పనులను పరిశీ లించారు. సమీక్షలో రామగుండం రీజియన్‌లోని జిఎంలు ఎ.మనోహర్, కల్వల నారాయణ, టి.వెంకటేశ్వర్ రావు ఉన్నారు. 7ఎల్ఇపి భూగర గని సందర్శన కోసం వచ్చే పర్యాటకులకు సింగరేణి సంస్థ ఇతి వృత్తాన్ని వివరించే విధంగా నమూనాలు, బొగ్గు ఉత్పత్తికి సింగరేణిలో వాడుతున్న యంత్రాలు, ఉద్యో గులకు, పరిసర గ్రామాలకు సంస్థ చేపడుతున్న సంక్షేమ కార్యక్ర మాలు, పర్యావరణ సమతుల్యం కోసం సంస్థ చేపడుతున్న మొక్కల పెంపకం, సింగరేణి సంస్థ సాధించిన అవార్డులు, రివార్డులు, బొగ్గు ఉత్పత్తికి ఉద్యోగులు ఎలాంటి వాతావరణంలో పని చేస్తారు అనే విషయాన్ని విపులంగా వివరించే విధంగా ఏర్పాట్లు చేయాలని డైరెక్టర్ జిఎంలకు దిశా నిర్దేశం చేశారు. వారి వెంట ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం సివిల్ ధనుంజయ, గని మెనేజర్ నీలేష్ మహేందర్ తదితరులున్నారు.

## వైభవంగా జంట నాగశీల ప్రతిష్టాపన పూజలు

### - నేడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడులోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మార్గశిర మాసంను పురస్కరించుకొని జంట నాగ శిల ప్రతిష్టాపన, ప్రధాన గోపుర కలశ ప్రతిష్టాపన ఆదివారం జరుగనుంది. ఇందులో భాగంగా శనివారం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బ్రహ్మశ్రీ భువనగిరి సందీప్ శర్మ, జిల్లా బ్రాహ్మణ సేవా వాహిని అధ్యక్షులు నవీన్ శర్మ ఆధ్వర్యంలో నాగ ప్రతిష్టా పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం దాతలచే సమకూర్చిన స్వామివారి ఆభరణాలను, వెండి నామాలు, శిఖరము, నాగశీల ప్రతిమ, వెండి రుద్రాక్షమాల, నక్షత్ర హారతి, పంచహరతి, దారపాత్ర స్వామివారికి దాతలు భువనగిరి సందీప్ శర్మ, శారద, నవ్య, శివ ప్రసాద్, నాగరాణి ఆధ్వర్యంలో కమిటీకి అందించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పూణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, అఖండ దీప ప్రజ్వల, గోపూజ, అంకురార్పణ, గణపతి హోమం, ఆజ్య పూర్ణాహుతి కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగొండ సమ్మయ్య, సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఎంపిటిసి పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం కులస్తులు, పురోహితులు కందుకూరి శ్రీకాంత్ శర్మ, కార్తికేయ శర్మ, శశిధర్ శర్మ, ఒగ్గు పూజారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆదివారం నాడు జంట నాగశీల ప్రతిష్టాపన, కలుష ప్రతిష్టాపన తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ సమ్మయ్య యాదవ్ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఇంటి వద్దకు చేరుకున్న దళిత బంధు లబ్దిదారులు

వీణవంక, ప్రభాత వార్త:



హుజురా బాద్ నియోజకవర్గంలోని దళిత బంధు లబ్ధిదారులు తమ సమస్యల పరిష్కారం కోసం హుజురాబాద్ నియోజకవర్గ దళిత బంధు ఇంచార్జీ కొత్తూరి రమేష్ ఆధ్వర్యంలో శనివారం సుమారు 300 మంది వీణవంక మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్దకు చేరుకోగా, కాగా ఆయన రాక వాయిదా పడడంతో సమాచారం అందుకున్న ఎమ్మెల్సీ లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కై హామీ ఇవ్వడంతో వెనుతిరిగి వెళ్ళిపోయారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అని బిఆర్ఎస్ నాయకులు కొంకటి లింగమూర్తి అన్నారు. స్థానిక బస్టాండ్ ఆటో యూనియన్ పాయింట్ వద్ద ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చిత్ర పటానికి కొంకటి లింగమూర్తి శనివారం పాలాభిషేకం చేశారు. నియోజక వర్గంలోని లారీ, వ్యాన్, కార్ ఆటో డ్రైవర్లందరికి తన సొంత ఖర్చులతో ఇన్సూరెన్స్ చేయించడం గొప్ప విషయమని ఎమ్మెల్యేను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుక్క మనోజ్, ఇనగంటి రమేష్, కాదాసు చంద్రయ్య, కొత్త తిరుపతి, నీలి శంకర్, కొత్తకొడ ప్రభు, ముత్యాల గట్టేష్, సిద్ధి సందీప్, అరికిల్ల పవన్, కల్యాణ్, నీలి నర్సయ్య తదితరులున్నారు.

## క్రీడలతో మానాసికోల్లాసం

### - అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ వాత్సల్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్‌టియుహెచ్ యూనివర్సిటి లెవల్ బెస్ట్ ఫిజిక్, వెయిట్ లిఫ్టింట్, పవర్ లిఫ్టింగ్ పురుషులకు, జూడో బాలికల విభాగంలో యూనివర్సిటీ లెవల్ టీమ్ సెలక్షన్స్ నిర్వహించినట్లు కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటీ లెవల్ సెలక్షన్స్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... క్రీడలతో మానాసికోల్లాసం, దేహదారుడ్యం పెంపొందుతాయని కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ అన్నారు. క్రీడాకారులు తమ తమ విభాగాల్లో పరిమితి సాధించి దేశానికి మోడల్స్ జెఎన్‌టియుహెచ్ డాక్టర్ ఎన్ఎస్ దీలిప్ మాట్లాడుతూ.... వివిధ కళాశాల నుండి క్రీడా పోటీలకు హాజరైనా విద్యార్థులను అభినందించారు. ఈ పోటీల్లో గెలుపొంది యూనివర్సటీకి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... వివిధ కళాశాలల నుండి 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారని సంతోషం వ్యక్తం చేశారు. జడ్జీలు జాతీయ జూడో కోశాధికారి కైలసమ్ యాదవ్, జనార్ధన్ రెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు దామోదర్, ఇంద్రపాల్ సింగ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




## నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేందుకు తగిన చర్యలు చేపట్టాలి

### - సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎస్.చంద్రశేఖర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎస్.చంద్రశేఖర్ సూచించారు. సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 1ను ఆయన శనివారం సందర్శించారు. వ్యూపాయింట్ నుంచి గనిలో జరుగుతున్న ఉత్పత్తి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు తక్కువ సమయం మాత్రమే ఉందని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి బొగ్గు లక్ష్యాలతోపాటు రవాణా లక్ష్యాలను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని, ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. ఆయన వెంట ఆర్జీ 3 జిఎం టి.వెంకటేశ్వర్ రావు, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాక్రిష్ణ, ప్రాజెక్ట్ అధికారి యానంది శెట్టి, సీనియర్ సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మినారాయణ తదితరులున్నారు.

## ఓదెల మల్లన్న చెరువులకు గండి వద్దు

### - మా జీవనోపాధి ప్రభుత్వమే కాపాడాలి

### - మచ్చ కార్మిక సంఘం నాయకులు


ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం దగ్గర ఉన్నటువంటి రెండు చెరువులు అవి చిన్న మల్లన్న కుంట పెద్ద మల్లన్న కుంట దేవస్థానం పుట్టినప్పటి నుండి అట్టి చెరువులో మత్స్య కార్మికులు జీవనోపాధి కొనసాగించుకుంటున్నారు, జీవిస్తుంటారు. అట్టి చెరువును ఈరోజు దేవస్థానం పాలకమండలి సభ్యులు చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ దౌర్జన్యంగా రెండు చెరువులను గండి పెడుతున్నారని అట్టి గండిని మత్స్య కార్మికులు అందరూ ఏకాస్తులమై ఆపి వేశారు. ఆ గండి పైన ప్రభుత్వం, అధికారులు తగిన చర్య తీసుకుని మా జీవనోపాధి కాపాడి మాకు న్యాయం చేయాలని మత్స్య కార్మిక సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. సంఘం అధ్యక్షులు మంద రాజయ్య, నాయకులు మంద కుమారస్వామి, పిట్టల నర్సింగం, పందెన నరసింగం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన ఏఎస్ఐ లక్ష్మిరాజ్యం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో శ్రీ రాజగోపాల స్వామి ఆలయంలో శనివారం ఓదెల మండలంలో ఉన్న అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములందరికి పోత్కపల్లి ఏఎస్ఐ బాలసాని లక్ష్మిరాజం శ్రీ రాజగోపాల స్వామి ఆలయంలో అన్నదానం బిక్ష కార్యక్రమం నిర్వహించారు. వారికి ఆ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షలు ఉండాలని అయ్యప్ప స్వామి ని వేడుకున్నారు.

# ఆశాలకు శ్రమ దోపిడీ

- తప్పని పని కష్టాలు - పనికి తగ్గ వేతనం లేక ఇబ్బందులు
- సర్వేల పేరిట అవస్థలు - పని భారం తగ్గించాలని వేడుకోలు
- ఉద్యోగ భద్రత కల్పించాలంటున్న కార్యకర్తలు




**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండడానికి పరోక్షంగా,ప్రత్యేక్షంగా ఆశా కార్యకర్త దోహదపడుతోంది. నిత్యం పల్లెల్లో గడపగడపకు తిరుగుతూ కుటుంబ సభ్యుల ఆర్యోగ సమస్యలను తెలుసుకుంటూ, సూచనలు, సలహాలు ఇస్తూ ఆర్యోగ పరిరక్షణకు పాటుపడుతున్న ఆశా కార్యకర్తలకు మాత్రం కష్టాలు వెంటాడుతున్నారు. నిత్యం శ్రమ దోపిడీకి గురవుతున్న, పనికి తగ్గ మాత్రం వేతనం దొరకడం లేదు. ఇద్దరు చేయాల్సిన ఒక్కరిపైనా పని భారం మోపడంతో ఆశాలకు ఇబ్బందులు తప్పడం లేదు. సర్వేల పేరుతో నిత్యం పని చేయిస్తున్నప్పటికి, వారి పనిని గుర్తించి,వేతనం ఇవ్వడంలో మాత్రం ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.పల్లెల్లో ప్రతి కుటుంబంలో సభ్యురాలుగా మారి విధులు నిర్వహిస్తున్నప్పటికి, ప్రభుత్వం మాత్రం వారి న్యాయమైనా డిమాండ్‌లు నేరవేర్చడంలో ముందుకు రావడం లేదు. చాలిచాలనీ జీతంతో కుటుంబ పోషణ భారంతో పాటు పనుల పేరిత నెత్తిన మోయలేని పని భారం మోపుతున్నారు. పలుమార్లు తమకు పని తగ్గట్టు వేతనం పెంచాలని డిమాండ్ చేసినప్పటికి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. కోనరావుపేట మండలంలో 45 మంది ఆశా కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి, కరోనా బాధితులకు మందులు పంపిణీ చేయడంతో పాటు వారి ఆరోగ్యం నయం అయ్యేవరకు సలహాలు,సూచనలు చేశారు. సొంత మనుషులు దగ్గరకు వెళ్లలేని పరిస్థితుల్లో కూడా కోవిడ్ బాధితులకు వైద్య సేవలందించారు. వీరి పనులను గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును అందించింది. కానీ వీరి సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించినప్పటికి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం గుర్తించడం లేదని ఆశా వర్కర్లులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా 2013లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ చేసిన సిఫార్సుల మేరకు ఆశా కార్యకర్తలను కార్మికులను గుర్తించి, కనీస వేతనంతో పాటు పెన్షన్,ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరింది. ఎన్‌హెచ్ఎం స్కీమ్ ప్రైవేటీకరణ రద్దు చేసి, ప్రభుత్వమే నిర్వహించి, బడ్జెట్ పెంచాలని కోరింది. పక్క రాష్ట్రంలో ఆశలకు రూ.10 వేలు ఇస్తున్నట్లు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

**సర్వేల పేరుతో ఇబ్బందులు..:** నిత్యం ప్రభుత్వం అమలు చేసే ప్రతి పనికి పల్లెలో ఆశా కార్యకర్తలతో సర్వేలు చేయించడం అనవాయితీ వస్తుంది. అదేవిధంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టే పనులు సైతం ఆశా కార్యకర్తలను భాగస్వాములను చేయడంతో పని భారం అదనంగా చేయాల్సి వస్తుంది.పరీక్ష కేంద్రాలు, ఎలక్షణ్ కేంద్రాల వద్ద సైతం ఆశా కార్యకర్తలకు విధులు తప్పడం లేదు. కానీ అదనంగా చేసిన సేవలకు మాత్రం ఎలాంటి పారితోషకం ప్రభుత్వం చెల్లించడం లేదని కార్యకర్తలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**పనుల అధికం..వేతనం శూన్యం:** నిత్యం ఆయా పనుల పేరుతో ఆశా కార్యకర్తలకు పనులు చేయించుకుంటున్నప్పటికి, పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. టీబీ టెస్ట్ కోసం తీసుకునే స్ఫూటమ్(ఉమ్మి) దగ్గర నుంచి ప్రస్తుతం ప్రారంభమైనా లెప్రసి(కుష్టు) సర్వే వరకు పనులు చేస్తున్నారు. వారికి ఇప్పటి వరకు వీటికి వేతనం అందడం లేదు. ప్రతి నెల షుగర్, బీపీల సర్వేలు చేయడంతో పాటు ఇంటింటికి వెళ్లి నెల నెల మందులు అందజేస్తున్నారు. గతంలో చేసిన కంటి వెలుగు,ఎన్‌సీడీ,కరోనా సమయంలో చేసిన పని దినాలు, ఎన్‌సీవీ,ప్యామిల్ ప్లానింగ్ సైతం డబ్బులను ఇప్పటి వరకు కార్యకర్తలు అందించలేదు.ఎన్‌డీడీ పథకం, ఈ హెల్త్ పథకం కుడా పైసలు మంజూరు చేయలేదని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రతి నెల టార్గెట్ పేరుతో కార్యకర్తలను వేధించడంతో పాటు టార్గెట్ అందుకోని వారికి జీతంలో కోత విధిస్తున్నారని వాపోతున్నారు. చేసిన పనులకు మాత్రం పైసలు ఇవ్వకుండా జీతంలో మాత్రం కోతలు విధించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికి కొందరు టార్గెట్ రీచ్ కాకపోవడంతో రూ.3వేల నుంచి రూ.4 వేలు మాత్రమే జీతం తీసుకుంటున్నారు. ఇప్పటికైనా ఫిక్స్‌డ్ జీతం ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తూ,పని భారం తగ్గించాలని కార్యకర్తలు వేడుకుంటున్నారు. అనారోగ్యంతో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరుతున్నారు. తమ న్యాయమైనా డిమాండ్‌లు నేరవేర్చ వరకు కుష్టు సర్వేలో పాల్గొనమని విధులకు వెళ్లకుండా నిరసన వ్యక్తం చేస్తున్నారు.








# సామాన్య కార్యకర్తకు దక్కిన అరుదైన గౌరవం

- సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాను
- సివిల్ సప్లయ్ కార్పోరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్

**కరీంనగర్,ప్రభాతవార్త:** టీఆర్ఎస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు అరుదైన గౌరవం దక్కిందని సివిల్ సప్లయ్ కార్పోరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.శనివారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో,విలేకర్ల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.సామాన్య కార్యకర్తగా ఉన్న తన కూతురు వివాహానికి వచ్చి,సివిల్ సప్లయ్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటనని అన్నారు.ముఖ్యమంత్రి అప్పగించిన బాధ్యతలను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తానని తెలిపారు. టిఆర్ఎస్, బీఆర్ఎస్‌గా మారిని తర్వాత మొట్ట మొదటగా తనను చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.దేశ ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం కోరుకుంటుందని అన్నారు. బిహార్, మహారాష్ట్రలో కేసిఆర్ పర్యటించినప్పుడు,అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టారని గుర్తుచేశారు. గత 3 నెలల నుంచి ప్రతిపక్షాలు ఇష్టంవచ్చినట్లు అసత్యాలు మాట్లాడుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో పాదయాత్రలు చేస్తూ టిఆర్ఎస్‌పై విమర్శలు చేయడం తప్ప,ప్రజలకు ఏం చేశారో తెలుపాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి రాష్ట్రంలోని సంక్షేమ పథకాల గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు.సంజయ్ అజ్ఞానంతో మాట్లాతున్నారని విమర్శించారు.తెలంగాణ ఉద్యమంలో బిజెపి కిషన్ రెడ్డి పాత్ర లేదని అన్నారు.కాంగ్రెస్ గెలిస్తే టాటా,బిర్లాలకి అదే బిజెపి గెలిస్తే అదాని,అంబానిల కార్పోరేట్ సంస్థలకు దోచి పెడుతున్నారని ఆరోపించారు.తెలంగాణను మళ్లి ఆంధ్రలో కలిపేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు.బండి సంజయ్,షర్మిలా కావాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.చట్టంలో ఉంటే కార్పోరేటర్ పదవికి రాజీనామా చేసి,సివిల్ సప్లయ్ కార్పోరేషన్ చైర్మన్‌గా కొనసాగుతానని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, శ్రీనివాస్, రాము, కుమార్, తిరుపతి, అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఓసిపి 5లో సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన డైరెక్టర్స్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె ఓసిపి 5లో 33/3.3కెవి సబ్ స్టేషన్‌ను సింగరేణి డైరెక్టర్స్ ఎస్.చంద్రశేఖర్, డి.సత్యనారాయణలు ప్రారంభించారు. ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా డైరెక్టర్స్ ఎస్.చంద్రశేఖర్, డి.సత్యనారాయణ, టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి హాజరై శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎస్.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5 విస్తరణలో భాగంగా ఏరియా వర్క్‌షాప్ దగ్గరలో 13.62కోట్ల రూపాయలతో నూతనంగా ఈ సబ్ స్టేషన్ నిర్మించినట్లు తెలిపారు. ఆర్జీ 1లోనే అన్నింటికి ఒకే దానికి అనుసంధానించి 9 కిలోమీటర్ల పాత పవర్ లైన్ తీసివేసి కొత్తగా పునరుద్ధరించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఓఎఐ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, ఎజిఎం ఇఅండెంజగన్మోహన్ రావు, ఎస్ఓటూజిఎం రాంమోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏజంట్ బి.సైదులు, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, అధికారులు డిజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, డిజిఎం సివిల్ నవీన్ కుమార్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, ప్రకాష్, ఆంజనేయులు, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, వసంత్ కుమార్, యుగేంధర్, ఇతర ఉన్నతాధికారులున్నారు.

## ఈవెంట్స్‌కు ప్రణాళికతో అభ్యర్థులు ముందుకు సాగాలి

- సింగరేణి ఆర్జీ I జిఎం కల్వల నారాయణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పోలీస్ రిక్రూట్‌మెంట్ ఈవెంట్స్‌కు సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులు ప్రణాళికతో ముందుకు సాగాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ సూచించారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధులతో స్థానిక జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో ఇస్తున్న శిక్షణ ముగిసింది. శనివారం ముగింపు కార్యక్రమాన్ని స్థానిక జిఎం కార్యాలయంలో చేపట్టగా ముఖ్య అతిథిగా జిఎం కల్వల నారాయణ హాజరై స్పూర్తిదాయక సందేశం ఇచ్చారు. 290 మందికి శిక్షణతోపాటు ఖర్చుకు వెనుకాడకుండా పౌష్టికాహారం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు సిఎంఓఎఐ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, అధికారులు ఆంజనేయులు, ఆంజనేయ ప్రసాద్, శ్రావణ్ కుమార్, శిక్షకులు తిరుపతి, సంపత్ ఉన్నారు.

## సందేశ్మాతక చిత్రాలతో సమాజంలో మార్పు

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సందేశాత్మక చిత్రాలు సమాజంలో మార్పుకు దోహద పడుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణ యూట్యూబర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మంద భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సిరిఫంక్షన్ హాల్‌లో జరిగిన యూట్యూబర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అంశాలపై సందేశాత్మక చిత్రాలను నిర్మించి, యువత సన్మార్గంలో నడదిపించేలా చూడాలని పిలుపునిచ్చారు. సాంకేతికత అనేది మంచి కోసం వినియోగిచుకోవాలని, తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాళ్లపల్లి రాజేశం, ఉమా మహేష్, కనకం రమణ, జిల్లా గౌరవ అధ్యక్షులు దామర శంకరయ్య, ప్రధాన కార్యదర్శి పూరెల్ల గురుమూర్తి, కోశాధికారి గోలి తిరుపతి, కార్యనిర్వహక అధ్యక్షులు బొడ్డుపల్లి రాంమ్మూర్తి, క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు కుమార్ పటేల్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జక్కని శ్రీలత, బుర్ర గడ్డ రవి కుమార్, పసులేటి సదయ్య, చేని కేశవులు, వేముల అశోక్, నీలి శ్రీకాంత్ తదితరులున్నారు.



# సింగరేణి ఉద్యోగుల సంక్షేమం, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం

**- యువకార్మికులే ప్రాజెక్టులకు పట్టుకొమ్మలు -డైరెక్టర్ సావాల్గె చంద్రశేఖర్**



**రామగిరి, డిసెంబర్10, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలోని ఉద్యోగుల సంక్షేమంకు, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు యాజమాన్యం మొదటి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన నిధులను కేటాయింస్తోందని డైరెక్టర్ ఆపరేషన్,పా సావాల్గె చంద్రశేఖర్ శనివారం అన్నారు. వివరాల్లోకి మండలంలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు ఆవరణలో కార్మికుల సంక్షేమం దృష్ట్యా నూతనంగా రూ.14లక్షల వ్యయంతో నిర్మించిన మ్యాన్ వే, అదే విధంగా రూ.24లక్షల వ్యవయంతో నిర్మించిన ఫిట్ స్టోర్‌ను డైరెక్టర్ ఏపిఎ జీయం ఎన్‌వికే శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొదటి ప్రాజేక్టు అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టు అని అన్నారు. ఈ ప్రాజేక్టులో ఇటీవలే నూతనంగా కారుణ్య నియామకాల ద్వారా యువ కార్మికులు వస్తున్నారని అన్నారు. ఈ యువ కార్మికులు రాబోయ్యే రోజుల్లో అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టుకి పట్టు కొమ్మలని అన్నారు. యువకార్మికులంతా కలిసి కట్టుగా వారి సీనియర్ కార్మికుల సూచనలు పాటిస్తూ వారికి కేటాయించిన విధులను క్రమ శిక్షణతో నిర్వహించాలన్నారు. అదే విధంగా సంస్థ నిర్దేశించిన లక్ష్యాల సాధనను ప్రతి క్షణం రక్షణ సూత్రాలను పాటిస్తూ సాధించాలన్నారు. అదే విధంగా నూతనంగా వస్తున్న యువ కార్మికుల ఆలోచనలకు తగ్గట్టుగా గనుల ఆవరణలో సంక్షేమంకు, అదే విధంగా వారికి అనుగుణంగా తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే లక్ష్యంగా నిధులను కేటాయిస్తూ ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ మిరియాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చ్యగిరి నరేందర్, ఏరియా ఇంజనీరు సీతారామం, ప్రాజెక్టు అధికారి కొలిపాక నాగేశ్వర్ రావు, ప్రాజెక్టు ఇంజనీరు టీ.రాఘురాం, సివిల్ ఎస్ఈ (ఇంచార్జీ డిజీయం) పద్మరాజు, పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మినారాయణ, ప్రాజెక్టు మేనేజర్లు కోడెం జనార్ధన్, ములుకుంట్ల తిరుపతి, టీబీజీకేఎస్ గని ఫిట్ సెక్రటరీ దాసరి మల్లేషం, తదితర అధికారులు, కార్మికులున్నారు.

# వైయస్ షర్మిలను అడ్డుకోవడం ప్రభుత్వం కుట్ర

**- వైయస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దుబ్బ నీరజ**

**- నియోజకవర్గ కేంద్రంలో వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష**



**మానకొండూర్, ప్రభాతవార్త :** వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిలరెడ్డి ప్రజాప్రస్థానం పాదయాత్రకు హైకోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పాదయాత్రకు అడ్డుపడి అరెస్టు చేయడం సిగ్గుచేటని వైయస్సార్ తెలంగాణ పార్టీ మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ దుబ్బ నీరజ అన్నారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు వైయస్సార్ షర్మిల అరెస్టుకు మద్దతుగా మానకొండూర్‌లో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దుబ్బ నీరజ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులచే అక్రమ అరెస్టులు చేపిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆరోపించారు. టీఆర్ఎస్ భ్రుత్వం అవినీతి పాలనపై వైయస్సార్ తెలంగాణ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు మంద స్వామి, భాగ్యలక్ష్మి, ఎలకపల్లి ప్రమీల, తులసి, కవిత, శ్రావణ్, వసంత, శారద, సుగుణ, బాబురెడ్డి, రాకేష్, ప్రసాద్, అర్జున్, మైపాల్‌రెడ్డి, గజ్జల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న ఛలో ఢిల్లీ విజయవంతం చెయ్యండి

**- శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోని ఎస్సీ వర్గీకరణ**

**- బిల్లుకు చట్టబద్దత కల్పించాలి**

**- ఎమ్ఎస్‌పి జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ దుమాల గంగారాం**



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** ప్రస్తుతం జరిగే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనూ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎమ్ఎస్‌పి జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ దుమాల గంగారాం డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా జగిత్యాల అర్బన్,మండల మహాజన సోషలిస్ట్ పార్టీ కన్వీనర్ మోతె గ్రామానికి చెందిన బిరుదుల గంగారాంను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ దుమాల గంగారాం మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్‌గౌడ్ ఆదేశాల మేరకు ఎమ్ఎస్‌పి పేర్కొంటుంది.షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టభద్దత కల్పించకపోవడం మూలంగా మాదిగ-మాదిగ ఉపకులాలు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్న దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రజాస్వామ్యం చట్టసభల సాక్షిగా పార్టీ మేనిఫోస్టోలో సాక్షిగా షెడ్యూల్ కులాల వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్న బిజెపి అధినాయకత్వం వెనకడుగు వేయడానికి ఎందుకు ప్రయత్నిస్తుందో వివరించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.దేశంలోని మెజార్టీ పార్టీల ఏకాభిప్రాయం ఉన్నటువంటి వర్గీకరణ బిల్లుకు చట్టభద్దత కల్పించే విషయంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాజకీయంగా రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరిస్తున్నామని,మాదిగలకు బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ కో కన్వీనర్ బెజ్జంకి సతీష్,జగిత్యాల నియోజకవర్గం బోనగిరి కిషన్,జగిత్యాల పట్టణ ఇంచార్జి బొల్లారపు దివాకర్,జుట్టు గంగారాం,బొల్లారపు రమేష్,మల్యాల అనిల్,బొల్లారం రాజేష్,బొల్లారపు రాజేష్,నక్క గంగారం,నక్క రాజబాబు,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలను

# పెంచాలని మంత్రికి వినతి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలను పెంచాలని మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు జెఎన్‌టియు హెచ్ జాక్ కమిటీ మాజీ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ పెద్దపల్లి శాతకర్ణి, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను మరమ్మత్తులు చేపట్టి ఆధునీకరించాలని, సఖి భవన నిర్మాణం చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికారమైన కోడిగుడ్లు ఇవ్వడం లేదని, వీటిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్‌గా మారిన సందర్భంగా బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి ప్రజా సంగ్రామ యాత్రను విజయవంతం చేయాలి



**కొడిమ్యాల ప్రభాత వార్త:** 13 తేదీన మంగళవారం రోజున ప్రజా సంగ్రామ యాత్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పాదయాత్ర కొడిమ్యాల మండలానికి వస్తున్న సందర్భంగా శనివారం బిజెపి మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంగ్రామ యాత్రకి మండలం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అట్లాగే 15వ తేదీన కరీంనగర్ ఎస్సార్ కాలేజ్ మైదానంలో జరిగే ముగింపు భారీ బహిరంగ సభకి మండలం నుండి అధిక సంఖ్యలో తరలివెల్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్టీ సీనియర్ నాయకులు నీలగిరి గంగారావు, ఏలేటి నర్సింహారెడ్డి, డబ్బు గౌతమ్‌రెడ్డి, మండల నాయకులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, సురకంటి ముత్యంరెడ్డి, గోల్కొండ రాజు, వడ్లకొండ బుచ్చిరాములు, దానప్నేని రామచంద్రరావు, ఆకునూరి తిరుపతి, ఎర్రోజు శ్రీనివాస్‌చారి, శోభన్, బండారి నరేష్, పీసరి నాగరాజు, బండ నరసింహారెడ్డి, అరుణ్‌కుమార్, మహిపాల్‌రెడ్డి, సాయిబాబా, బల్కం రాజు, నరేష్, బైరి హరీష్, పెద్ది శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగుతున్న

# చకుముఖి సైన్స్ సంబరాలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ చేకుముఖి సైన్స్ రాష్ట్ర స్థాయి సంబరాలు శనివారం రెండవ రోజు కొనసాగింది. మీట్ థి సైంటిస్ట్ ప్రోగ్రాం కార్యక్రమంలో ఓయి ప్రొపెసర్ సత్యప్రసాద్ హాజరయ్యరు. విద్యార్థులు శాస్త్ర వేత్తలను ప్రశ్నలు అడిగి సమాదానాలను నివృత్తి చేసుకొన్నారు. అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ విద్యార్థులంత బాల్య దశలో సైన్స్ పట్ల అసక్తి పెంచుకొని గొప్ప శాస్త్రవేత్తగా రాణించాలని అన్నారు. శాస్త్రవేత్తగా రాణించలంటే ప్రతి అంశాన్ని క్షణంగా పరిశోధన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొపెసర్ రుక్మిణి, నిమ్స్ మాజి డైరెక్టర్ దాసరి ప్రసాద్, ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్, సిసిఎమ్బి శాస్త్రవేత్త డాక్టర్ రాధా, ప్రొపెసర్ లక్ష్మారెడ్డి, బియన్ రెడ్డి రామచంద్రయ్య, అదినారయణ, కోయ వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారత-ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న మహిళ సంఘ సభ్యురాలు సత్తవ్వ

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** హైదరాబాద్ కొండాపూర్‌లోని నోవాటేల్ హోటల్‌లో ఈరోజు సుప్రీం కోర్టు న్యాయమూర్తి హిమకోహ్లీ చేతుల మీదుగా జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన మహిళ స్వశక్తి సంఘ సభ్యురాలు మారు సత్తవ్వకి ఎమ్ఐఏఎమ్‌సి-గ్రూప్ ఆఫ్ మేడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళ సాధికారిక-ఎక్సలెన్సీ అవార్డు అందుకోవడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో మహిళ సాధికారతకు కృషి చేసిన 9 మంది మహిళలకు ఈ అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. ఇందులో సెర్ప్ మహిళల సంఘ సభ్యులకు సంబంధించి 3 అవార్డులు వరంగల్, ఖమ్మం, జగిత్యాల జిల్లాల మహిళ సంఘాల సభ్యులకు ప్రధానం చేయడం జరిగింది. వివిధ హోదాలో ఉన్న మహిళ ప్రముఖులు ఇట్టి కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా డిఆర్‌డివో ఎస్ వినోద్, అదనపు పిడి సుదీర్, జిల్లా డిపిఎంలు ఎపియంలు, సెర్ప్ సిబ్బందితో పాటు మండల ఎపియం వి.గంగాధర్, మండల సమాఖ్య సభ్యులు, సిబ్బంది అభినందనలు తెలపడం జరిగింది.



## మహిళా డిగ్రీ విద్యార్థినీలకు మానవ హక్కులపై అవగాహన ర్యాలీ




**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్, పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మానవ హక్కులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మానవ హక్కుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రజిని, వైస్ ప్రిన్సిపాల్ సుధా సింధు, విద్యార్థినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చీటి నర్సింగరావు మండలంలో పర్యటన...రైతులతో భేటీ...

**- సెస్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి**



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చీటి నర్సింగరావు విస్తృత పర్యటన చేశారు. పలు గ్రామాల్లో రైతులతో, నాయకులతో సమావేశమై సెస్ ఎన్నికలలో మంత్రి కేటిఆర్ అండతో పోటీ చేస్తున్నట్లు వారికి తెలిపారు. సెస్ డైరెక్టర్‌గా గెలిపిస్తే రైతులకు, మండల ప్రజలకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. సెస్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## జిల్లా బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**సిరిసిల్ల, ప్రభాతవార్త :**
బహుజన సమాజ్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన మాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చాకలి రమేశ్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పాలనపరమైన వ్యవహారాలను పూర్తిగా అగాధంలోకి నెట్టివేసిందని అధికార యంత్రాగాన్ని క్రమశిక్షణతో ఉంచడంలో స్థానిక మంత్రి కేటిఆర్, వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు, జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డి పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. అధికార యంత్రాంగం ప్రజా సంక్షేమాన్ని మరిచిపోయి రాజకీయాల జోక్యంతో కాలం గడుపుతున్నారని ఇకనైనా పూర్తిస్థాయిలో అధికార యంత్రాంగాన్ని క్రమశిక్షణతో ఉండేవిధంగా ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని కోరారు. ఆయా శాఖల జిల్లా అధికారులు కిందిస్థాయి ఉద్యోగుల పని విధానాన్ని పర్యవేక్షణ చేయడంలో అలసత్వం కొనసాగిస్తున్నారని, ఇదే విధంగా సాగితే పార్టీపరంగా కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మ్యాకల మునీందర్, ఉపాధ్యక్షుడు చంద్రునాయక్, ప్రధాన కార్యదర్శి వర్దవెల్లి స్వామిగౌడ్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల ఇంచార్జిలు లింగంపల్లి మధుకర్, బొడ్డు మహేందర్, బందెల దేవరాజు, నంద్యానాయక్, ఈసంపెల్లి కొంరయ్య, అన్నల్‌దాసు భాను, అరకాల రమేష్, రవీందర్, మునిగె భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్య సేవలు అందించడమే ప్రతిమ ఫౌండేషన్ లక్ష్యం

**- డాక్టర్ చెన్నమనేని వికాస్**

చందుర్తి, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతంలో నిరుపేదలకు వైద్య సేవలు అందించడమే ప్రతిమ ఫౌండేషన్ లక్ష్యమని ప్రతిమ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ నగునూర్ ఆధ్వర్యంలో శనివారం చందుర్తి మండలంలోని జోగాపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ చెన్నమనేని వికాస్- డాక్టర్ దీపలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ దవాఖాన మీ దరా వ్జా దగ్గరికి వచ్చి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మనం ఆరోగ య్యంగా ఉండాలంటే మంచి అలవాట్లు, మంచి ఆలోచనలు, మంచి ఆహారం, ఈ మూడు చాలా ముఖ్యమన్నారు. పల్లెల్లో చాలా మంది మద్యపానం, ధూమపానం, అంబారీ వంటి చెడు అలవాట్ల వల్ల క్యాన్సర్ బారినపడుతున్నారని, పల్లెల్లో చాలామంది ఇలాంటి వ్యాధులకు ఎక్కువగా గురవుతున్నారని



కావున ముందస్తుగా క్యాన్సర్ గుర్తించి చికిత్స అందించాలన్నారు. అందరి భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని, కరోనా వంటి విపత్కర సమయంలో రైతులు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. దేశానికి అన్నం పెట్టిన రైతన్నలకు అండగా ప్రతిమ ఫౌండేషన్ నిలుస్తుందని, ఇదివరకే చందుర్తి మండల కేంద్రానికి ఉచిత అంబులెన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే కాకుండా మహిళా సాధికారత కొరకై ప్రతిమ ఫౌండేషన్ పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతిమ ఫౌండేషన్ ద్వారా కుట్టుమిషన్లు, స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. యువత కోసం ప్రతిమ ఫౌండేషన్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి ఎంతోమంది యువతకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో 683 మందికి ఓపి, సాధారణ జబ్బులు, రక్త పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష (మమ్మోగ్రఫీ), గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలు, ఎక్స్‌రే పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. 483 మందికి పలు రకాల వైద్య పరీక్షలు ఆరోగ్య రథం ద్వారా అందించారు. తదుపరి వైద్య పరీక్షల కోసం 56 మందిని ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అనంతరం వికాస్-దీప దంపతులు జోగాపూర్ గ్రామంలోని మహిళలకు, యువతులకు ఉచిత సానిటీ ప్యాడ్స్ మూడు నెలలకు సరిపడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నాగం కుమార్, గ్రామ సర్పంచ్ మ్యాకల పర్శరాములు, ఎంపిటిసి మ్యాకల గణేష , ఉపసర్పంచ్ గంట మల్లేశం, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు, ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సిరిసిల్ల, ప్రభాతవార్త :**
మంత్రి కేటిఆర్ సహకారంతో సిరిసిల్ల పట్టణంలోని 18వ వార్డుకు సంబంధించిన వ్యక్తులకు అనారోగ్యంతో చికిత్స చేసుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందని స్థానిక కౌన్సిలర్ గడ్డం చందన భగవాన్ అన్నారు. శనివారం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. వేముల లత కీ.శే. ప్రభాకర్‌కు 50 వేలు, పెంద్యాల సువర్ణ రాజేందర్‌కు 30 వేలు, గాజుల జయరాంకి 12,500లు, వేముల మల్లేశం, వెంకటయ్యకి 10 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు కాగా చెక్కులను అందించారు. లబ్ధిదారులు సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త :**



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఆది శ్రీనివాస్‌ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శనివారం ఉత్తర్వులు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఆది శ్రీనివాస్ 1985లో విద్యార్థి దశలో ఐటిఐలో సెక్రటరీగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 1987లో రుద్రంగి గ్రామీణ కార్యదర్శిగా, 1989 నుంచి 1991 వరకు యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శిగా, 1991 నుంచి 1995 వరకు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1995లో చందుర్తి జడ్పీటిసిగా ఎన్నికయ్యారు. 1997లో జడ్పీ ఫ్లోర్ లీడర్‌గా, 1997 పిసిసి మెంబర్‌గా, 2001లో రుద్రంగి ఎంపిటిసితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా, అధికార ప్రతినిధిగా, 2003లో చందుర్తి ఎంపీపీగా, 2005లో రాజన్న ఆలయ చైర్మన్‌గా, 2007లో రెండోసారి రాజన్న ఆలయ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో పిసిసి కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2009, 2010, 2014, 2018 నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పోటీచేశారు. ప్రస్తుతం టిపిసిసి కార్యదర్శిగా కొనసాగుతున్న ఆది శ్రీనివాస్‌ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమించడం పట్ల పార్టీ నాయకులు,హర్షం వ్యక్తం చేస్తూ ఆది శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యక్ష రాజకీయాల్లోకి చీటి నర్సింగరావు

**◆ మంత్రి కేటిఆర్ ఆశీర్వాదంతో సెస్ డైరెక్టర్‌గా పోటీ చేస్తా ◆ ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి ◆ సెస్‌ను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం ◆ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నరసింగరావు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా సుధీర్ఘ రాజకీయాల్లో కొనసాగుతూ మంత్రి కేటిఆర్‌కు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి కృషిచేస్తున్నానని తెలిపారు. ఎన్నిక వచ్చిన పార్టీ గెలుపు, మంత్రి కేటిఆర్ విజయం కోసం పనిచేశానని అన్నారు. మంత్రి కేటిఆర్ ఆశీర్వాదంతో సెస్‌ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నానని తెలిపారు. తంగళపల్లి మండల సెస్ వినియోగదారులు(ఓటర్లు) నన్ను డైరెక్టర్‌గా గెలిపించాలని, సెస్ వినియోగదారులకు, మండల ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. నాకు ఒక్క అవకాశం ఇస్తే, నా మంచితనం కనపడుతుందని, ఈ విషయం తంగళపల్లి మండల ప్రజాప్రతినిధులందరికీ తెలుసని మాట్లాడారు. సమర్థుడైన నాయకుడని నన్ను నమ్మితే, నాయకు తంగళపల్లి మండలం నుండి సెస్ డైరెక్టర్గఆ సేవ చేసే అవకాశం ఇస్తే, మీ బాధలన్నింటిని పంచుకుంటానని తెలిపారు. నాకు ఏ ఒక్కరితో విభేదాలు లేవని మంత్రి కేటిఆర్, పార్టీ కోసం నిరంతరం కృషిచేస్తానని తెలిపారు. తంగళపల్లి మండల ప్రజలు, రైతులు, నాయకులు, ప్రజాప్రతినిధులను సెస్ డైరెక్టర్‌గా భారీ మెజారిటీతో గెలిపించాలని నర్సింగరావు వేడుకున్నారు. సెస్ డైరెక్టర్‌గా అవకాశం కల్పిస్తే సెస్ అభివృద్ధికి కృషి చేస్తూ మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవచేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్మాని రామలింగారెడ్డి,



జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వలకొండ వేణుగోపాల్‌రావు, నేరెళ్ల ప్యాక్స్ మాజీ చైర్మన్ పబ్బతి విజయేందర్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, సర్పంచులు బాలసాని పర్శరాములు, కొయ్యడ రమేష , మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు అంకారపు రవీందర్, ఏసిరెడ్డి రామ్‌రెడ్డి, మిట్టపల్లి జవహర్‌రెడ్డి, బుస్స లింగం, సురభి నవీన్‌రావు, నులుగొండ శ్రీనివాస్, గుగ్గిళ్ళ ఆంజనేయులు, మిరాల శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలువేరు సంజీవ్, టిఆర్ఎస్ యువజన నాయకులు నక్క ప్రేమ్, నేరెళ్ల అనిల్, పొన్నాల చక్రపాణి, బొడ్డు శ్రీధర , బొంగరం జనార్దన్‌రెడ్డి, బండి జగన్, సిరిసిల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండల సర్వసభ్య సమావేశం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండల స్థానిక ప్రజా ప్రతినిధుల సర్వసభ్య సమావేశం ఎంపిడివో కార్యాలయంలో శనివారం తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనిత అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికి ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... ఇటీవల వచ్చునూర్ గ్రామంలో అభివృద్ధి పనుల శంఖుస్థాపన, ప్రారంభోత్సవ శిలాఫలకంలో ప్రోటోకాల్ ప్రకారం ఎంపిటిసి పేరు లేకపోవడంపై ప్రశ్నించారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల ఎంపిటిసి పై ప్రశ్నించారు. అనంతరం మండంలోని ఆయా గ్రామాల ఎంపిటిసి లందరూ సమావేశాన్ని బహిష్కరించి, ఎంపిడివో కార్యాలయం ముందుబైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఎంపిపి కేతిరెడ్డి వనిత ఆదేశానుసారం ఎంపిడివో రవీందర్ రెడ్డి, సర్పంచులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, బోయిని కొమురయ్య, రావుల రమేష్‌తో పాటు సర్పంచులు, అధికారులు వెళ్ళి ఎంపిటిసిలతో చర్చలు జరిపి ప్రోటోకాల్ ప్రకారం ఎంపిటిసిలు సమావేశంలో పాల్గొన్న అనంతరం సమావేశం మళ్ళీ ప్రారంభమైంది. ఈ సమావేశంలో రేణికుంట సర్పంచ్ బోయిని కొమురయ్య మాట్లాడుతూ.... గ్రామాలలో ఉత్పన్నమైన అనేక సమస్యలను పరిష్కరించడానికి సమావేశం ఏర్పాటు చేస్తే కొన్ని విభాగాల సంబంధిత అధికారులు సమావేశానికి రాకపోవడం, గైర్హాజర్ కావడంతో మా సమస్యల ప్రశ్నలకు సమాధానం ఎవరు చెప్పాలని నిలదీశారు. దీనితో వెంటనే ఎంపిపి కేతిరెడ్డి వనిత జోక్యం చేసుకుని విభాగాల సంబంధిత అధికారులు రాకపోవడంపై వివరణ తీసుకుని ఇక ముందు సంబంధిత అధికారులు అందరూ సమావేశంలో పాల్గొనే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనిత, ఎంపిడివో రవీందర్ రెడ్డి, సర్పంచులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, బోయిని కొమురయ్య, రావుల రమేష్, వై. వెంకటేశ్వర్ రావు, మేడి అంజయ్య, మీసాల అంజయ్య, జక్కాని శ్రీవాణి, రెడ్డి త్రివేణి, ఉమారాణి, ఎంపిటిసిలు కొత్త తిరుపతి రెడ్డి, కొమురయ్యలతో పాటు ఆయా గ్రామా సర్పంచులు, ఎంపిటిసిలు, సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలకు లోబడి పనిచేయాలి

**-- మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలకు లోబడి పని చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంటలోని చాణక్య డిగ్రీ కాలేజీలో శనివారం దేశంలో మానవ హక్కుల స్థితిగతులపై సదస్సు నిర్వహించారు. నగర పౌరులు, విద్యార్థిని, విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని పాలన సాగిస్తున్నామని రాజ్యాంగం హామీ ఇచ్చిన సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా పాలన సాగిస్తున్నాయని అన్నారు. పౌరులందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రాజ్యాంగ విలువలకు లోబడి, పౌరుల హక్కులను గౌరవిస్తూ పనిచేసే విధంగా పాలన సాగించాలని, ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నుండి వచ్చిన మానవ హక్కుల వేదిక నాయకులు గుంటి సామ్రాజ్యం, చంద్రమోహన్, బిసి సంఘం నాయకులు వొల్లాల శ్రీనివాస్, హరిబాబు, చాణిక్య డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ రవీందర్ లు పాల్గొన్నారు.




## త్వరలోనే కొండగట్టుకు ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి జగిత్యాల సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 100 కోట్ల నిధులు ప్రకటించడం పట్ల కృతజ్ఞతగా శనివారం ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా చొప్పదండి రవిశంకర్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు కొండగట్టు ఆలయ అర్చకులు కలిసి శ్రీ స్వామివారి ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ కొండగట్టు పర్యటన ఉంటుందని ఆలయంలో మాస్టర్ ప్లాన్ ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ మారుతి, అర్చకులు జితేంద్ర ప్రసాద్, చిరంజీవి పాల్గొన్నారు.



## సర్దార్ రవీందర్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ గా సర్దార్ రవీందర్ సింగ్‌ని నియమించినందుకు శనివారం జడ్‌పి కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ శుకురోద్దీన్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు సర్దార్ రవీందర్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో నిఖార్సు అయినా ఉద్యమకారులను గుర్తించి పదవులు కట్టబెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్‌కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహామ్మద్ భాషీర్ భాయ్, మొహమ్మద్ అంకూస్, మొహమ్మద్ షఫీ, నోమాన్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ సింగ్‌కు సన్మానం

**-- మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్‌గా నియమితులైన కరీంనగర్ జిల్లా మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్‌ను కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు, మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు సాదవేణి వినయ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రవీందర్ సింగ్‌కి పౌర సరఫరాల సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు ఇచ్చిన సిఎం కేసీఆర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## దళిత బంధు యూనిట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో దళిత బంధు లక్ష్మికి చెందిన లక్ష్మి ఫుట్‌వేర్ షాప్ ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుగురు సదానందం, కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## నూతన రేషన్ షాప్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో రేవెల్లి సుప్రియ నూతన రేషన్ షాప్ నెం: 203 ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ గౌడ్, గాజుల భాస్కర్, పాతకాల రమేష్, రావికంటి రాజ్‌కుమార్, మొలుగూరి మొగిళి తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం

**గూడూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిరుపేద సుశీల ఇటీవల మృతి చెందగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్వర్యంలో శనివారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామపార్టీ ఆధ్వర్యంలో కి ్వంటా బియ్యాన్ని అందజేసారు. కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ పూనెం యాకయ్య, సమ్మెట శ్రీను, బాలునాయక్, గోపగాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## యాదవహక్కుల పోరాట సమితి పాదయాత్రను విజయవంతం చేయాలి

**రఘునాథపల్లి, డిసెంబరు10 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని ఎల్లమ్మ గుడినుంచి పెంబర్తి రోడ్డు వరకు జరిగే యాదవ హక్కుల పోరాట సమితి మహాపాదయాత్రను విజయవంతం చేయాలని యాదవహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తాటికొండ వెంకటేష్ యాదవ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 50సంవత్సరాలు నిండిన ప్రతీ యాదవులకు పెన్షన్ అందించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో యాదవ కార్పోరేషన్ ఏర్పాటుచేసి యాదవులను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. యాదవులకు గొర్రెలపంపిణీకి అర్హులైన వారందరికి బ్యాంకుల్లో జమచేయాలని అన్నారు. ఈ పాదయాత్రకు జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ పాల్గొంటారని ఆయన తెలిపారు. సమావేశంలో తోటకూరి రమేష్, కావటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లాకు శుభాకాంక్షలు తెలిపిన వారాల

**రఘునాథపల్లి, డిసెంబరు10 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులుగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పదవికాలాన్ని మరో రెండుసంవత్సరాల కాలంపాటు పొడిగిస్తూ సీఎం కేసీఆర్ ఇటీవల నిర్ణయం తీసుకున్న శుభసందర్భంగా హైదరాబా ద్‌లోని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్ శనివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులుగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి పదవి కాలాన్ని మరో రెండు సంవత్సరాలు పొడిగించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**...43 ఏళ్ల తర్వాత ఒకేచోట కలవడం ఆనందంగా ఉంది**

**... జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని జడ్పీఎస్ఎస్(బాయ్స్) సర్‌సిల్క్ పాఠశాలకు చెందిన 1978-79 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల అపూర్వ సమ్మేళనంగా ఘనంగా జరిగింది. ఈ సమ్మేళన వేడుకలు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు. శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమ్మేళనంలో 43 ఏళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులంతా ఒక చోట కలుసుకుని స్మృతులను గుర్తుచేసుకున్నారు. జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్టారావు మాట్లాడుతూ 1978-79వ సంవత్సరంలో 10వ తరగతి చదువుకొని ఇంటర్, డిగ్రీ పై చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడి ఉండడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కొంత మంది ఉద్యోగాలు, రాజకీయంగా మన బ్యాచ్ నుండి ఉన్నత స్థాయి లో పలువురికి సేవ చేస్తూ గొప్ప స్థాయిలో గురువులకు మన తల్లి దండ్రులకు ఎంతో పేరు తీసుకు వచ్చామని కాని ఈ పాఠశాలను పరిచయం చేసింది తల్లి తండ్రులయితే ఈ సమాజానికి సేవ చేసే అటువంటి బుద్ధి జ్ఞానాన్ని నింపిన ఉపాధ్యాయులకు జివితాంతం రుణపడ ఇఉంటామని అన్నారు. అప్పుడు ఉన్నటువంటి కష్టకాలంలో చ దువువుకుని ఈ రోజు ఈ స్థానంలో ఉన్నామంటే మన పట్టుదల అని ఇక ముందు కూడా మనమంతా అవకాశం ఉన్నపుడుల్లా సమ్మేళనం చేసుకుందామన్నారు. తాను ప్రస్తుతం జిల్లా జడ్పీ వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్నానని రానున్న రోజుల్లో కూడా నా పూర్తి సమయాన్ని సిర్పూర్ ప్రజలకు నిరంతరం సేవ చేసుకుంటు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే సోదరుడు కోనేరు నాగేశ్వర్‌రావు, పూర్వ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.




## రబింద్రా ప్లే స్కూల్‌లో ఘనంగా హెల్పర్స్ డే

*ముథోల్,ప్రభాతవార్త :*

ముథోల్‌లోని రబింద్ర ప్లే స్కూల్‌లో హెల్ఫర్స్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వృత్తుల వేశాధరణలో వచ్చి అందరిని విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ వృత్తులు పవిత్రమైననవి, ప్రతి వృత్తిని గౌరవిం చాలని అన్నారు. ప్రతీ వృత్తి నైనుణ్యంతో కూడి ఉన్నదని, ప్రతీ వృత్తిలో ఎంతో శ్రమదాగి ఉన్నదని, సమాజ అభివృద్ధికి ప్రతివృత్తి అవసరమేనని తెలిపారు. దేహానికి అవయవాలు ఎంత ముఖ్యమో, సమాజాభివృద్ధికి ప్రతీ వృత్తి అంతే ముఖ్యమని, మనం గడుపుతున్న ఈ విలాసాల కంటే ముందు వృత్తులే ఆధారమైనవని పేర్కొన్నారు. ప్రతీ వ్యక్తికి ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, చైర్మన్ భీమ్‌రావు, దేశాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**...మిసాల్ ట్రైనింగ్‌కు ఎంపిక**

*వాంకిడి,ప్రభాతవార్త :*

వాంకిడి మండల కేంద్రంలోని బెండార గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మిసాల్ ట్రైనింగ్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ తెలిపారు. ప్రిన్సిపల్ గోపాల్ ఆదేశాల మేరకు ఇంచార్జి ప్రిన్సిపల్ స్వామి ఆధ్వర్యంలో విద్యార్థులలో సామాజిక స్పృహ నాయకత్వ లక్షణాలపై గుజరాత్ వడోదర ఓయాసిస్ తెలంగాణ కళాశాల విద్యాశాఖ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిసాల్ ప్రాజెక్టులో ఆసిఫాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. నవంబర్ 7న ప్రారంభించిన మిసాల్ ప్రాజెక్టులో విద్యార్థులకు వ్యాసరచన, బృంద చర్య, నాయకత్వ లక్షణాలపై వివిద పోటీలు నిర్వహించారు. మొత్తం 32 మంది పాల్గొనగా ఇద్దరు విద్యార్థులు ప్రీతేష్(బికాం), సాయి విఘ్నేష్(బిఏ)లు రాష్ట్రస్థాయికి ఎంపియ్యారని ఇంచార్జి ప్రిన్సిపల్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినం దించారు. వీరికి ఏడాదిలో రెండు వర్క్‌షాపులను హైదరాబాద్‌లో నిర్వహి స్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మిసాల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సంధ్యారాణి, అధ్యాపకులు మల్లేశం, శ్రీనివాస్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## బస్‌పాస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*

ఆసిఫాబాద్ ఆర్టీసి పరిధిలో దివ్యాంగులకు బస్‌పాసుల జారీ కోసం ప్రత్యేక మేళాను నిర్వహిస్తున్నట్లు ఆర్టీసి డీపో మేనేజర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారుల సహకాంతో ఈనెల 12న కౌటాల, 14న సిర్పూర్(టి),6న సిర్పూర్(యు) ఎంపీడీఓ కార్యాలయాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ ప్రత్యేక మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ (ఒరిజినల్,జిరాక్స్) ఆధార్‌కార్డు జిరాక్స్, ఫోటోతో పాటు సేవ రుసుము 50 రూపాయలు చెల్లించి బస్సు పాస్ పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఆపదలో అండగా సిఎం రిలిఫ్ ఫండ్

**-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*

ఆపదలో ఉన్న వారికి సిఎం రిలిఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కరోనా సమయంలో ఆనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది లక్షల రూపాయలు ఖర్చు చేసుకున్న పట్టణానికి చెందిన జావిద్ సిఎం రిలిఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రెండు లక్షల రూ.ల చెక్కును ఎమ్మెల్యే జావిద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని వారికి సిఎం రిలిఫ్ ఫండ్ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా, ఎండి షాకీర్ సిద్ధికి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ గంగాధర్, సాదక్, పాల్గొన్నారు.

# నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ముదిరాజ్ మత్స్యకారులకు సభ్యత్వం కల్పించాలి

**- ముదిరాజ్ మహాసభ నేతల డిమాండ్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

బాసర మొదలుకొని చెన్నూరు వరకు ఇటు గోదావరి, అటు ప్రాణహిత పెనుగంగా నది పరివాహక ప్రాంతాల్లో నివసించే ముదిరాజ్ మత్స్యకారులకు బేషరతుగా మత్స్యసహకార సంఘాల్లో సభ్యత్వం కల్పించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సలెంధర్ శివయ్య ముదిరాజ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కందుల సదానంద ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శనివారం రోజు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మూడు కిలోమీటర్ల దూరంలోనే గోదావరి నదీ జలాలు సుందిళ్ల ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ పుష్కలంగా ఉండి మత్స్య సంపద అధికంగా ఉన్నప్పటికీ గోదావరిఖని పట్టణంలో ముదిరాజ్ మత్స్యకారులకు సభ్యత్వం కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 6 ద్వారా 18 సంవత్సరాలు నిండిన యువకులందరికీ సభ్యత్వం కల్పించాలని ఆదేశించినప్పటికి కొన్ని ప్రాంతాల్లో మత్స్యశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారించడం వల్ల ముదిరాజ్ మత్స్యకారులు ప్రభుత్వపరంగా వస్తున్న ప్రయోజనాలను పొందలేకపోతున్నారని వారు అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముదిరాజ్‌లను గంగపుత్రుల తర్వాత చెరువులపై రెండవ అధికారం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ ఆ ప్రకటన మాత్రం ఆరేళ్ల గడుస్తున్నా కార్యరూపందాల్చడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ముదిరాజ్ మత్స్యకారులకు సభ్యత్వం కల్పించే విషయంలో ఒక సామాజికవర్గం వారు చేస్తున్న ఒత్తిడిలకు మత్స్యశాఖ అఇకారులు సభ్యత్వాలు కల్పించకుండా ముదిరాజ్ మత్స్యకారులను తమ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం ఆపకుంటే మత్స్యశాఖ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని ముదిరాజ్ మహాసభల నేతలు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా మొదలుకొని నిర్మల్‌లోని బాసర, మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు వరకు ఇరువైపుల ఉన్న కరీంనగగర్, జగిత్యాల జిల్లాలోని ముదిరాజ్ మత్స్యకారులందరికీ వెంటనే చేపలు పట్టేందుకు వీలుగా సభ్యత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతం నుంచి 11కిలోమీటర్ల దూరంలో ఉన్నవారికి చేపలు పట్టే విధంగా లైసెన్సులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో లైసెన్సులు జారీచేయకుండా మత్స్యశాఖ అధికారులు అలసత్వం వహిస్తున్నారని, ఇది ఎంతవరకు సహించేది లేదని స్పష్టం చేవారు. ముదిరాజ్‌లకు చెరువులతోపాటు ప్రాజెక్టులలోచేపలు పట్టేందుకు సభ్యత్వం కల్పించాలని అప్పటి ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేంధర్ పర్యవేక్షణలో జీవో నెంబర్ 6 ను ప్రభుత్వంతో పోరాడి సాధించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్‌లు ఆకుల భూమయ్య, తూడి రాజన్న, పిట్టలబోయిని కుమార్, తీగల రాజు, గూడచారాలు, నారాయణ, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

## శక్తి సామర్థ్యాలను ప్రదర్శించినందుకు మైదానం అన్ని విధాలుగా సానుకూలం

### -జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

శనివారం, సోమవారం ప్రత్యేకంగా మహిళా అభ్యర్థుల శారీరక దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తుండగా, మహిళ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా మహిళా సిబ్బంది ద్వారా పర్యవేక్షణ చేస్తూ, ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మూడో రోజు మహిళా అభ్యర్థులకు 800 మీటర్ల పరుగు, షాట్ పుట్ లాంగ్ జంప్ లాంటి అంశాలలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. శనివారం 873 మహిళా అభ్యర్థులు రావాల్సి ఉండగా 734 మహిళా అభ్యర్థులు హాజరై 482 అభ్యర్థులు అన్ని అంశాల పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది తుది పరీక్షకు అర్హత సాధించారని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మహిళ అభ్యర్థులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మహిళా కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్సైలు, ఎస్సైలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి బందోబస్తును నిర్వహించినట్లు సోమవారం కూడా ఇదేవిధంగా మహిళా సిబ్బంది ద్వారా పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ రోజు పరీక్షలు నిర్వహించిన వారిలో అడిషనల్ ఎస్పీలు సి సమయ్ జాన్‌రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఆర్ వెంకటేశ్వరనఉల, డీఎస్పీలు ఉమేందర్, ఎస్ ఎస్‌వి వెంకటేశ్వర్‌రావు, ఎస్ ఉపేందర్, సీహెచ్ నగేందర్, జిల్లా సీఐలు, ఆర్ఐలు మహిళ ఎస్సైలు,ఎస్సైలు, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్ ట్రాఫిక్, కమ్యూనికేషన్ అధికారులు పాల్గొన్నారు.



## దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉంది

### -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉందని, విద్యార్థి దశ నుంచే విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టేలా మేధస్సుకు పదును పెట్టాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. జిల్లా కేంద్రంలోని కాన్వెంట్



హై స్కూల్‌లో జరుగుతున్న యాభైవ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు ఎమ్మెల్యేకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసి కార్యక్రమంలో అతిథులు వారికి దిశా నిర్దేశం చేశారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న సైన్స్ ఫేర్‌లో భాగంగా దా దాపు ఆరు వందల మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రయోగాలను ప్రదర్శనలో ఉంచారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థి దశ నుంచే ఆసక్తి పెంపొందించుకొని నూతన ఆవిష్కర ణలకు శ్రీకారం చుట్టాలన్నారు. దేశ భవిత తరగతి గదిలోనే ఉందన్న ఆయన విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాం క్షించారు. ఈకార్యక్రమంలో డీఈఓ ప్రణిత, డీఎస్ఓ రఘురమణ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

భరంపూర్ కొండపైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు దర్శించుకున్నారు. శనివారం తలమడుగు మండలంలోని భరంపూర్ గ్రామ శివారులో గల కొండపై వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాలకన్న అన్నదాన గొప్పదని స్వామివారి ఆలయంలో ఈ రోజు అన్నదానం పెట్టడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. దేవాలయ అభివృద్ధికి నావంతుగా ఎల్లప్పుడు కృషి చేస్తూనే ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, నాయకులు శ్రీనివాసరెడ్డి, అబ్బుల్లా, సునీతారెడ్డి, ఎంపీటీసీ చంటి, ప్రకాష్, గంగాధర్, శాస్త్రీ, మల్లేష్, సత్యనారాయణ, జాదవ్, మహేష్, గజానంద్, మున్న, స్వామి, వినోద్ పాల్గొన్నారు,.



## డాక్టర్ ఎల్లల దత్తాత్రేయకు జన్మదిన శుభాకాంక్షలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

విద్యార్థుల, యువకుల, నిరుద్యోగుల, కార్మికుల, కర్షకుల, మహిళల హక్కులకై నిరంతరం పోరాడుతున్న యువనేత, తెలంగాణ రాష్ట్ర మలిదశ



ఉద్యమానికి ఓయూ కేంద్రంగా నాయకత్వం వహించి విద్యార్థి చైతన్య రథసారథి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఆదిలాబాద్ ముద్దుబిడ్డ యువ నేత ఓయూ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ ఎల్లల దత్తాత్రేయ ఉన్నత విద్యావంతుడు టీవీ డిబేట్స్ స్పెషల్ ఆయన నిరంతరం పోరాటం వల్ల నేడు ఎన్నో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిపికేషన్లు విడుదలవుతున్నాయి. దత్తాత్రేయ స్నేహితులు ఉద్యోగులు ప్రజాప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా జన్మదిన శుభాకాంక్షలను సోషల్ మీడియాలో హోరెత్తించారు. పలు సంఘాల వారు యువకులు విద్యార్థులు పలువురు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా జాతీయ మానవ హక్కుల దినోత్సవం

సిరికొండ, ప్రభాతవార్త:

మండలంలోని పొన్న గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా అధ్యక్షులు అత్తి సంజీవ్ ముఖ్యఅతిథిగా హాజర



య్యారు. ఈ సమావేశంలో పిల్లలు, మహిళలు హక్కుల గురించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలను నడపొద్దు


మరిపెడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. లేనిచో అట్టి వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. ఆటోలలో పరిమితికి మించిన ప్రయాణికులను ఎక్కించవద్దన్నారు. మైనర్లు వాహనాలు

## బండిసంజయ్ పాదయాత్ర విజయవంతం కావడంతో అభినందనలు తెలిపిన నిర్మల్ బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

బండి సంజయ్ 5వ విడత ప్రజాసంగ్రామ యాత్ర విజయవంతం



కావడంతో భారతీయ జనతాపార్టీ నాయకులు, యాత్ర ప్రముఖ్ గంగిడి మనోహర్‌రెడ్డిని, నిర్మల్ నియోజకవర్గ పాదయాత్ర ఇంచార్జిగా ఉన్న పెద్దోళ్ల గంగారెడ్డిలను బండి సంజయ్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామరాజేశ్వర్‌రెడ్డి, నాయకులు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, అంజికుమార్‌రెడ్డి, అప్పాల గణేష్ చక్రవర్తి, నాయుడి మురళీలను అభినందించడం జరిగింది.

## హిమాచల్‌లో కాంగ్రెస్ ఏర్పాటుపై హర్షం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హిమచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలకు, రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జువ్వాడి నర్సింగరావుల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పర్యటన చేయనున్నట్లు తెలిపారు. హిమచల్ ప్రదేశ్ మాదిరిగానే తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గం శేఖర్, అందె మారుతి, అబ్దుల్ హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నేతలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఆది శ్రీనివాస్‌ను తంగళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆది శ్రీనివాస్‌ను జిల్లా అధ్యక్షులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, తంగళపల్లి సిటి కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల నరసింగం, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గడ్డం మధుకర్, మండల కిసాన్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కటకం రాజశేఖర్, మండల నాయకులు ముక్క వాసు, ఆరెపల్లి బాలు, యూత్ నాయకులు పయ్యావుల శ్రీకాంత్, గుగ్గిళ్ల భరత్, అంకారపు మధు పాల్గొన్నారు.



# గట్టమ్మ దేవరకు ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయించాలి

## నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్

*ములుగు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*

ములుగు గట్టమ్మ దేవరకు రాష్ట్ర ప్రభుత ్వం రూ. 5 కోట్లు కేటాయించాలని ఆదివాసీ నాయకపోడు ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో గట్టమ్మ ప్రధానపూజారి కొత్త సదయ్య ఆధ్వర్యంలో పూజారులు నాయకపోడు కమిటీ హాలులో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేందర్ మాట్లాడుతూ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి మా తాతల తరం నాటి నుండి నేటి వరకు కూడా గట్టమ్మ పూజారులుగా ఆదివాసీ నాయకపోడు కులస్తులం వ్యవహరిస్తూ నిరంతరం 24 గంటలు అమ్మవారి సేవలో నిమగ్నమై పనిచేస్తూ ఉంటారని తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరైన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర వెళ్లే భక్తులు ములుగు గట్టమ్మను దర్శించుకోవడం జరుగుతుందని అన్నారు. అలాంటి గట్టమ్మ జాతరకు ప్రభుత ్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. త్వరలో జరిగే మినీ మేడారం జాతరకు కోటి మంది భక్తులు వస్తారని బడ్జెట్‌లో ఐదు కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ నాయకపోడు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అరిగెల సుమతి, గట్టమ్మ ప్రధాన పూజారి ఆకుల సమ్మయ్య, కొత్త సారయ్య, అరిగెల సాంబయ్య, కొత్త రమేష్, మండల అర్జయ్య, మండపు నరేష్, కొత్త వెంకటేష్, అరిగెల సంజీవ, మొట్లపల్లి మల్లయ్య, సంతోష్, అచ్చురాజు, చిర్రా మహేందర్, అరిగెల పూర్ణచందర్, లక్ష్మి, నీల, లసుమమ్మ, అరుణ, సారమ్మ, రవి, రాములు పాల్గొన్నారు.



# మధ్య దళారులు లేని సంక్షేమ పథకాలు

## రూ.1.20 కోట్లు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

## ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

*ములుగు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*

మధ్య దళారులు లేని సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వంలో లబ్దిదారులకు అందజేస్తుందని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్య క్రమంలో స్థానిక ఎమ్మెల్యే ధనసరి అనసూయ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లతో కలిసి జడ్పీ చైర్మన్ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల వివాహాలకు తన వంతు సహాయంగా ఒక లక్ష రూపాయలు అందిస్తూ వారి కుటుంబాలలో వెలుగులు నింపేందుకే సిఎం కేసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ పథకం దేశంలో ఎక్కడా లేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలోనే సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 119 మంది లబ్దిదారుల కుటుంబాలకు కోటి ఇరవై లక్షల రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ ఇక్బాల్, ఎంపీటీసీలు పోరిక విజయ రాం నాయక్, గొర్రె సమ్మయ్య, స్వామి రావు, మాచర్ల ప్రభాకర్, ఆరేందుల రాధిక కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సైన్ రైజర్స్ విద్యార్థులకు సిస్మోగ్రాఫ్‌లో మొదటి బహుమతి

## విద్యార్థులను అభినందించిన డీఈఓ జి.పాణిని

## సన్ రైజర్స్ స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు

*ములుగు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి మాడల్ స్కూల్ వేదికగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించిన 50వ జిల్లా స్థాయి నేషనల్ సైన్స్, మాథ్స్, ఎన్విరాన్‌మెంట్ ఎగ్జిబిషన్ లో ములుగు పట్టణానికి చెందిన సన్ రైజర్స్ హైస్కూలు కు చెందిన విద్యార్థి టి. యశ్వంత్ రావు, ఎస్. తులసీ రామ్‌లు అడ్వాన్స్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ జూనియర్ విభాగంలో సిస్మోగ్రాఫ్‌కు మొదటి బహుమతి సాధించారు. వీరు త్వరలో జరుగబోయే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనడం జరుగుతుందని కరస్పాండెంట్ పెట్టెం రాజు తెలిపారు. తమ ప్రతిభను చాటి మొదటి బహుమతిని గెలుపొందిన విద్యార్థులకు, గైడ్ టీచర్స్ ఎం. శ్రీనివాస్, ఎస్.డి ఇమ్రాన్, ఈ. స్వామిలకు డీఈఓ జి.పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప ్పని జయదేవ్‌ల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సన్ రైజర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ పెట్టెం రాజు, వైస్ ప్రిన్సిపాల్ బల్గురి జనార్ధన్ పాల్గొన్నారు. కాగా బహుమతి గెలుపొందిన విద్యార్థులను, గైడ్ టీచర్లను కరస్పాండెంట్ రాజు అభినందించారు.



# బిఆర్ఎస్ ఆవిర్భావానికి హాజరైన పల్ల బుచ్చయ్య

## కేసిఆర్ పథకాలు ఇక దేశవ్యాప్తంగా

## రైతు బందు సమితి జిల్లా అధ్యక్షులు

*ములుగు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ వేడకులకు ములుగు జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు బిక్షపతిలు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సిఎం కేసిఆర్ దేశంలో తనకంటూ ఒక మార్కును సాధిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేసి నిరుపేద ప్రజలను అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటారని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ నేటి నుండి బిఆర్ఎస్ పార్టీగా ఆవిర్భావించిందని, కేసిఆర్ వెన్నంటి తెలంగాణ ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా ప్రజలు ఉండనున్నారని ఆయన పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్ వంటి పలు పథకాలను దేశంలో ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతారని ఆయన వివరించారు. ఆయన వెంట టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కావేరి చిన్న కృష్ణ, చింతగూడెం సర్పంచ్ దుర్గం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నుండి బిఆర్ఎస్‌లో 100 మంది చేరిక

## గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన జడ్పీ చైర్మన్

*ములుగు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*



ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ కొండి రవీందర్ బిఆర్ఎస్ పార్టీలో శనివారం చేరారు. బిజెపి పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వివిధ ప్రాంతాలకు చెందిన వారు సుమారు 100 బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీలో చేరిన వారిని జడ్పీ చైర్మన్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత ్వం ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా పాలన నడుస్తుందని అన్నారు. తెలంగాణలోని పథకాలను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టి దేశానికి ఒక సుపరిపాలన అందించాలనే ఉద్దేశ్యంతో సిఎం కేసిఆర్ బిఆర్ఎస్ ను ప్రవేశపెట్టారని తెలిపారు. కేసిఆర్ రాక దేశానికి రాక బిఆర్ఎస్ పార్టీలోకి బిజెపి నాయకులు చేరుతున్నారని అన్నారు. రాబోవు రోజుల్లో ములుగు నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో పలువురు చేరనున్నారని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కందగట్ల భాస్కర్, చిట్యాల రాజేందర్, క్యాతం రమేశ్, సదానందం, రామ్మూర్తి, వసంత, కల్పన, విజయ, వనమాల, లక్ష్మమ్మ, సరోజన ఉన్నారు.

# తెలంగాణలో రాబోయే ఎన్నికలలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

## రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మంజులా రెడ్డి

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ జెండా ఎగడరం ఖాయమని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు మంజులారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ జిల్లా మహిళా మోర్చ కార్యకవర్గ సమావేశం జిల్లా కార్యదర్శి ఈక మహాలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంజులారెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో దోహదపడుతున్నాయని, అందుకే గుజరాత్‌లో ప్రజలు మళ్లీ బీజేపీకి అత్యధిక మెజార్టీతో పట్టం కట్టారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ మాటలు ఎవరు వినే స్థితిలో లేరనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి జనగం సమ్మక్క, బాసాని సగుణ, మండల అధ్యక్షురాలు పలక గంగ, నిర్మల, వాజేడు మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు పార్వతి, కన్నాయిగూడెం మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు సంఘీత, గోవిందరావు పేట మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు



# మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దు

## ములుగు సిఐ మేకల రంజిత్ కుమార్

ములుగు, డిసెంబర్ 10, ప్రభాతవార్త : ప్రజలు మావోయిస్టులకు, అనుమానిత వ్యక్తులకు, గుర్తు తెలియని వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని ములుగు సిఐ మేకల రంజిత్ కుమార్ అన్నారు. ములుగు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ఆటంకం కల్పిస్తూ అమాయక ప్రజలను ఇన్ఫార్మర్ నెపంతో హతమారుస్తున్నారని తెలిపారు. మావోయిస్టులను గ్రామాలలోకి రానివ్వద్దని, వారి ఆచూకి తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజల అభివృద్దిని అడ్డుకొని అమాయక ప్రజలను హతమారుస్తున్న మావోయిస్టు నక్సల్స్‌ను గ్రామాల్లోకి రానివ్వద్దని ఆయన పిలుపునిచ్చారు. అసాంఘిక శక్తులకు, మావోయిస్టులకు ఆశ్రయం కల్పిస్తే వారు కూడా శిక్షార్హులవుతారని ఆయన హెచ్చరించారు.



## ఎగ్జిక్యూటివ్ సభ్యుడుగా బలరాంనాయక్

### రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా వెన్నం శ్రీకాంత్ రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్*

కాంగ్రెస్ అదిష్టానం ప్రకటించిన జాబితాలో తెలంగాణ ప్రదేశ్ కమిటి రాజకీయ వ్యవహారాల కమిటి, అదేవిదంగా ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యుడిగా కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్‌ను నియమించారు. రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా వెన్నం శ్రీకాంత్‌రెడ్డిని నియమిస్తూ శనివారం అదిష్టానం ప్రకటించింది. దీంతో జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలు అనందం వ్యక్తంచేశారు. జిల్లాకు సముచితస్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పల్లాకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు10 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులుగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పదవికాలాన్ని మరో రెండుసంవత్సరాల కాలంపాటు



పొడిగిస్తూ సీఎం కేసీఆర్ ఇటీవల నిర్ణయం తీసుకోవడం జరిఇంది. ఈ శుభసందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆయన నివాసంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేడాక్టర్ టి.రాజయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులుగా పల్లారాజేశ్వర్‌రెడ్డి పదవికాలాన్ని మరో రెండేళ్లు పొడిగించినందుకు గాను సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యేరాజయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, రఘునాథపల్లి మండల అధ్యక్షులు వారాల రమేష్ తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుతున్న వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు10 ప్రభాతవార్త :*

మండలంలోని తాటికొండ గ్రామంలో ఆరవ వార్డులోని మారపాక చంద్రయ్య అనారోగ్యకారణాలతో శుక్రవారం మృతిచెందాడు. ఈసందర్భంగా శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ వైస్‌ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి మృతుడి కుటుంబ



సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. అలాగే గ్రామంలో ఎవరు మృతిచెందిన తక్షణ ఖర్చుల నిమిత్తం మృతుల కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందచేస్తు వైస్ ఎంపీపీ తన మానవత్వాన్ని చాటుతున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు మారపాక రేణుక, గ్రామపెద్దలు మారపాక సాయిలు, బానాల యాదయ్య, పట్ల యాదగిరి, బొంగూరి యాదగిరి, మారపాక రామచందరన, ప్రభాకర్, జోజి, బాణాల సమ్మయ్య, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలను నడపొద్దు

*మరిపెడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి విధిస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. ఆటోలలో పరిమితికి మించిన ప్రయాణీకులను ఎక్కించవద్దన్నారు. మైనర్లు వాహనాలు నడపొద్దన్నారు. ఒకవేళ నడిపినచో అట్టి వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామన్నారు. వారి వెంట పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

## జల్సా దొంగల అరెస్ట్

### 87.5గ్రాముల బంగారం, 30తులాల వెండి 18500నగదు, సెల్‌ఫోన్, లాప్‌టాప్ సీజ్

### ముగ్గురు నిందితుల రిమాండ్

*జనగామ, డిసెంబరు10 ప్రభాతవార్త :*

తాళంవేసిన ఇండ్లే టార్గెట్‌గా పెట్టుకుని జల్సాలకోసం దొంగతనాలు చేస్తున్న దొంగల ముఠాను జనగామ పోలీసులు చేధించారు. ఈసంఘటనపై జనగామ డీసీపీ పి.సీతారాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత కొద్దిరోజులుగా జనగామ జిల్లాకేంద్రంలో ముగ్గురు నిందితులు జల్సాలకు అలవాటుపడి తాళంవేసిన ఇళ్లను టార్గెట్‌గా పెట్టుకుని పలు దొంగతనాలకు పాల్పడడాన్ని పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు ప్రత్యేకంగా విభాగాలను ఏర్పాటు చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు దేవరాజుల అనిల్, మొటికె మహేష్, మరొక మైనర్ బాలుడిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని డీసీపీ తెలిపారు. పట్టుబడిన నిందితుల నుంచి 87.5గ్రాముల విలువగల బంగారం, సుమారు నాలుగులక్షల ఇరవైతొమ్మిదివేల ఎనిమిదివందల ఎనభై ఏడు రూపాయలు, 30తులాల వెండి ఆభరణాలు, 18,500నగదు, ఒక లెనోవా లాప్‌టాప్, మరొక సెల్‌ఫోన్ సీజ్‌చేయడం జరిగిందన్నారు. గత కొద్దిరోజులుగా జనగామలో జరుగుతున్న దొంగతనాలకు చెక్‌పెట్టేందుకు వెస్ట్‌జోన్ జనగామ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ఈ కేసును చేధించడం జరిగిందని, కేసును చేధించిన జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎస్ఐ రఘుపతి, పోలీస్ బృందాన్ని డీసీపీ అభినందించారు.



## వీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం

*జనగామ టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త :*

విద్యార్థులకు తాను అండగా ఉంటానని జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా బీసీ గురుకుల పాఠశాలలో శనివారం వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ్ర ప్రవీణ్ అధ్యక్షతన అంతర్జాతీయ మానవ హక్కులదినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జెఎస్ఎఫ్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సుల్తాన్‌రాజు



హాజరయ్యారు. ఈసందర్భంగా సుల్తాన్‌రాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, తెలంగాణ రాష్ట్ర సాధన ద్వారా మన హక్కులు కాపాడుకో గలుగుతున్నామని, గ్రామాల్లో ఉన్న మూడాచారాలు ప్రాలద్రోలేది చదువుకున్న విద్యార్థులు మాత్రమే అని సూచించారు. జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్)రాష్ట్ర అధ్యక్షులు మంగళంపల్లి రాజు, జిల్లానాయకులు అనిల్‌చౌహాన్, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ అనిత, అన్వేషన్, బింగి నర్సింహులు, అఫ్రోజ్ పాల్గొన్నారు.

## రజకులకు ఐదులక్షల బీమా ఇవ్వాలి

*పాలకుర్తి, డిసెంబరు10 ప్రభాతవార్త :*

రజకులకు ఐదులక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించి మోపెడ్ వాహనాలు కరెంటు, ఇస్త్రీపెట్టేను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని రజక వృత్తిదారుల సంఘం మండలశాఖ అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో రజక సొసైటీ భవనంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రజకులకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ స్థలాలలో మోడ్రన్ దోబీగార్డ్‌లు నిర్మిస్తామని, ప్రభుత్వ ఆస్పత్రిలో, విద్యాసంస్థలలో హాస్టల్‌లో వృతినతపని రజకులకు ఇస్తామని ప్రభుత్వం నేటికి అమలు చేయాలని అన్నారు. అలాగే 50సంవత్సరాలు నిండిన ప్రతీ రజక వృత్తిదారునికి మూడువేల పెన్షన్ ఇవ్వాలని, రజకులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలలు ఇవ్వాలని, డ్రై క్లినిక్ షాపులకు 500యూనిట్లు చేయాలని, ఎల్‌టీ 2నుంచి ఎల్‌టీ 4కు మార్చాలని కోరారు. కార్యక్రమంలో చిట్యాల ఎల్లయ్య, సోమయ్య, సంపత్, వెంకన్న, సురేష్, ఎల్లయ్య, ఎల్లమ్మ, లక్ష్మి, సోమయ్య పాల్గొన్నారు.



## ఆదర్శ ఆటోయూనియన్ డ్రైవర్లకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

*బచ్చన్నపేట, డిసెంబరు10 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని ఆదర్శ ఆటోయూనియన్ కాలనీలో సొంత ఇంటిస్థలం ఉన్నందున అదే స్థలంలో ఆటోడ్రైవర్లకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి రాపర్తిరాజు డిమాండ్‌చేశారు. శనివారం రోజున బచ్చన్నపేట మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన ఆదర్శ ఆటోయూనియన్ సమావేశంకు బొలుగుల లక్ష్మణ్ అధ్యక్షత వహించగా రాపర్తి రాజు మాట్లాడారు. సమావేశానికి ముందు నూతనంగా నిర్మించుకున్న ఆటోయూనియన్ గద్దెపై సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ ఆదర్శ ఆటోయూనియన్ సభ్యులు చిట్టి రూపంలో ఏర్పాటు చేసుకుని సొంత ఇంటిస్థలం ఉన్నవారికి మూడులక్షల రూపాయలు



ఇంటినిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని ఆటో కార్మికులకు అమలు చేయాలని వారు కోరారు. సమావేశంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, సీఐటీయు జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, మండల కన్వీనర్ అన్నెబోయిన రాజు, ఆటోయూనియన్ మాజీ అధ్యక్షులు పస్తం ఐలయ్య, సందెల లక్ష్మణ్, మినులాపురం కనకయ్య, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలో రికార్డులు మాయం..?

- కనిపించని పంచాయతీ భూముల రికార్డు - అక్రమ కట్టడాల పై స్థానికుల అభ్యంతరం
- గత పంచాయతీ కార్యదర్శి నిర్వాకం - గ్రామానికి శాపంగా మారిన వైనం

**కోనరావుపేట,ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్యాలయంలో భూములకు సంబంధించిన రికార్డులు మాయం అయ్యాయి. గ్రామంలో ప్రహారీ గోడ నిర్మించుకోవాలన్న పంచాయతీ పర్మిషన్ కావాలని కోర్రీలు పెట్టె అధికారులు ఏకంగా పంచాయతీకి సంబంధించిన భూముల రికార్డు మాయం పై చర్యలు తీసుకునేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు. రికార్డులు మాయం కావడంతో గ్రామంలో అక్రమ కట్టడాల పై చర్యలు తీసుకునేందుకు ఆధారాలు కనిపించకపోవడంతో స్థానికులు అధికారుల పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామ పంచాయతీలో భూములకు సంబంధించిన రికార్డులు మాయం అయ్యాయి. గతంలో పని చేసిన పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గం నిర్లక్ష్యం వల్లె రికార్డులు మాయం అయినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన ఒకరు తన భూమిని గతంలో పంచాయతీకి విరాళంగా అందజేశారు. ఆ భూమిలో గ్రామానికి చెందిన ఒకరు ఇంటి నిర్మాణం చేపట్టారు. అంతటితో అగకుండా మరింతా భూమిని కబ్జా చేసుకోని మరో ఇంటి నిర్మాణం చేసేందుకు





సన్నాహాలు చేస్తుండగా, గ్రామానికి చెందిన యువకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి విచారణకు ఆదేశాలు జారీచేశారు. మండలాధికారులు గ్రామ పంచాయతీకి రికార్డులు పరిశీలించగా, రికార్డులు మాయమైనా విషయం బయటకొచ్చింది. గతంలో ఇక్కడ పని చేసిన పంచాయతీ కార్యదర్శి అక్రమ కట్టడం నిర్మించిన ఇంటికి సంబంధించిన భూముల రికార్డులను మాయం చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిలో ఇంటిని నిర్మించిన యాజమానికి పర్మిషన్, భూమి పత్రాలు మూడు రోజుల్లో సమర్పించాలని నోటిసులు జారీ చేశారు. కాగా గతంలో ఇక్కడ పని చేసిన కార్యదర్శి పై ఎలాంటి చర్యలు ఉన్నతాధికారులు తీసుకుంటారోనని స్థానికులు ఎదురు చూస్తున్నారు. పంచాయతీ భూముల రికార్డుల మాయం విషయమై ఎంపీడీవో రామకృష్ణను 'వార్త' వివరణ కోరేందుకు ఫోన్‌లో సంప్రదించగా, అందుబాటులో లేరు. కాగా అక్రమ నిర్మాణాల పై చర్యలు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్థానిక యువకులు హెచ్చరిస్తున్నారు.

# వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి బిఆర్ఎస్ పేరిట రాజకీయం

- రాష్ట్ర రైతులకు రుణమాఫీ చేయానోళ్లు దేశ రైతుల సమస్యలు తీరుస్తారా..?
- రాష్ట్రంలో అభివృద్ధి చేయకుండా దేశాన్ని ఉద్ధరిస్తారా..?
- 15న జరిగే బహిరంగా సభను విజయవంతం చేయండి
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్

**కరీంనగర్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి బిఆర్ఎస్ పేరిట ముఖ్యమంత్రి కేసిఆర్ రాజకీయ డ్రామాలు చేస్తున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.శనివారం కరీంనగర్ ఎంపి కార్యలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.కన్నతల్లికి అన్నం పెట్టనోళ్లు,పినతల్లికి బంగారు గాజులు చేయిస్తామన్నా సామెతల ముఖ్యమంత్రి కేసిఆర్ వ్యవహార శైలీ ఉందన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 8 ఎండ్లలో ఏం అభివృద్ధి చేసిందని ఎద్దేవ చేశారు.తెలంగాణని ఉద్ధరించనోళ్లు బిఆర్ఎస్ పెట్టి దేశాన్ని ఉద్ధరిస్తానని అనడం విడ్డురంగా ఉందన్నారు.రాష్ట్రంలో రైతాంగం అనేక కష్టలు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,రైతులకు రుణమాఫీ కూడా చేయడం లేదని అన్నారు.తెలంగాణలో కోటి కుటుంబాల జీవితాలతో ఆడుకుంటున్నది చాలదన్నట్టు బిఆర్ఎస్‌తో దేశంలో రాజకీయం చేయలనుకుంటే కుదరదని తెలిపారు.తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు, అమరవీరుల ఆశయ సాధనలను తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందన్నారు.



ప్రజా వ్యతిరేక టిఆర్ఎస్ ప్రభుత్వంపై బిజెపి పోరాటం చేస్తూందని పేర్కొన్నారు. అందులో బాగంగానే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్రతో ప్రజల్లోకి వెళ్తున్నారని,దీంతో కేసిఆర్‌కు భయం మొదలైందన్నారు. ఈ నెల 15న కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించబోయే బహిరంగా సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్ రెడ్డి,బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్,బోయినపల్లి ప్రవీణ్ రావు,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కలుగుతుంది

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** చెకుముఖి సైన్ సంబరాలతో విద్యార్థులకు సైన్స్‌పై పెంపోతుందని జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధి చౌరస్తా వరకు నిర్వహించిన సైన్స్ స్ట్రీ ట్ కార్నివల్ జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య ప్రారంభించారు. రెండో రోజు స్ట్రీట్ కార్నియల్ ద్వారా ప్రజల మద్య ప్రజల వద్దకు సైన్స్ కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు.విజ్ఞానదాయకంగా సైన్స్ సంబరాలు జరగడంతో ప్రదర్శనలు విద్యార్థులకు విశేషంగా అకట్టుకున్నాయి.సైన్స్ కార్నియల్‌లో ఇస్రో రాకెట్ లాంచ్,ఉపగ్రహ నమునాలు,అంతరిక్ష ప్రయెగశాల ప్రత్యేకంగా నిలిచాయి. ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ చెకుముఖి రాష్ట్ర స్థాయి సంబరాల ద్వారా విద్యార్థులు సైన్స్ పై క్షేత్ర స్థాయిలో పరిశోదనలపై అవగాహన కల్గుతుందని తెలిపారు.విద్యార్థులు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం అవగాహన కల్గియిండంతో భవిషత్యులో శాస్త్రవేత్తలగా తీర్చిద్దిడం జరుగుతుందని తెలిపారు.ప్రజల్లో ముడ నమ్మకాలు తోలిగి సైన్స్ పై అవగాహన పెంపోందిచడానికి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి సంబరాలు ఎంతో దోహదపడుతుందని



అన్నారు.ఇస్రో నమున లాంచర్‌లు,అంతరిక్ష ప్రయోగ శాల ద్వారా విద్యార్థులుకు విలువైన సమాచారం తెలుస్తుందని అన్నారు..ఈ కార్యక్రమంలో ప్రొపెసర్ రుక్మిణి, నిమ్స్ మాజి డైరెక్టర్ దాసరి ప్రసాద్,ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్,సిసిఎన్బి శాస్త్రవేత్త డాక్టర్ రాధా,ప్రొపెసర్ లక్ష్మారెడ్డి, బియన్ రెడ్డి రామచంద్రయ్య, అదినారయణ, కోయ వెంకటేశ్వర్లు, డిఎస్పి విశ్వ ప్రసాద్,టౌన్ సిఐ అనిల్ కుమార్,ఉపేందర్, శ్రీనాథ్,రాహుల్,గుర్రం అంజనేయిలు,సంపతి రమేష్, మార్వడి గంగరాజు, పాల్గొన్నారు.







## వివేకనందుని ఆలోచనలు

# దేశాభివృద్ధికి నాంది



మొదటి పేజీ తరువాయి...

ఏబీవీపీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి నుండి జాతీయ కార్యదర్శి వరకు బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ జన మంచి గౌరీ శంకర్ స్మారకంగా ఏబీవీపి తెలంగాణ శాఖ 2004 నుండి సామాజిక సేవా రంగంలో కృషి చేసిన 45 సంవత్సరాల లోపు యువతకు ఈ అవార్డును ప్రధానం చేస్తుంది.అవార్డు కింద 25 వేల రూపాయలు నగదుతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేస్తారు.గౌరీజీ యువ పురస్కారము ఈ సంవత్సరానికి గాను హైదరాబాద్‌కు చెందిన శ్రావ్య రెడ్డికి అందజేశారు. శ్రావ్యరెడ్డి వి అండ్ షీ అనే స్వచ్ఛంధ సంస్థ ద్వారా ఒంటరి మహిళల్లో ఆత్మవిశ్వాసం కల్పించి వారికి ఉపాధి కల్పించే ప్రాజెక్టులో గత కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తోంది. కరోనా సమయంలో నిరుపేదలకు, మురికివాడల్లో ఉండే ప్రజలకు ఆహారాన్ని అందజేయడవే కాకుండా ఉచితంగా శానిటైజర్లు,మాస్కులు అందజేసింది.ఆమె సేవలకు గాను పలు సంస్థలు అవార్డులు అందజేశాయి.గౌరీజీ యువ పురస్కారాన్ని శ్రావ్యరెడ్డి మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం ఉస్మానియా యూనివర్సిటీలో కళాశాల అధ్యక్షునిగా పనిచేశానన్నారు.తాను ఏ స్థాయిలో ఉన్నప్పటికీ ఢీల్లికి రాజైన తల్లికి కొడుకు అన్న విధంగా ఎబీవిపి నాకు తల్లి లాంటిదని అన్నారు.మార్పు అనేది సహజమని మార్పు సమాజంలో జరుగకపోతే మృత్యువుతో సమానం అన్నారు.వ్యక్తులు కూడా సమాజానికి అనుగుణంగా మార్పు చెందాలన్నారు.నేటి యువత భవిష్యత్ భవిత అని,దేశ పునర్నిర్మాణంలో యువత పాత్ర కీలకమని అన్నారు.మోదీ ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రారంభం అయ్యి,ప్రధాని వరకు వెళ్లాడన్నారు.సాధించాలనే తపన ఉంటే సాధించలేనిది అంటూ ఏది లేదని,యువత ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ దేశంలో కమ్యూనిజం,క్యాపిటలిజం పూర్తిగా విఫలమయ్యాయని ఈ దేశానికి సనాతన ధర్మమే శరణ్యమన్నారు. వివేకనంద ఆలోచన విధానమే ఈ దేశానికి మార్గదర్శనం అని కాలే కడుపు ఉంటే నువ్వేం ఆలోచించలేవు అనే విశ్వ జనీనా సిద్ధంతంకు నిర్వచనం ఇచ్చిన మహనీయుడు వివేకానంద అని అన్నారు.భారత దేశాన్ని కించపరచేలా మాట్లాడే ఆలోచన విధానాన్ని మానుకోవాలన్నారు.మోదీ నాయకత్వంలో భారతదేశం జి.-21 సమావేశాలకు ఆతిథ్యం ఇస్తుందని,ఇది మనందరికీ గర్వకారణం అన్నారు. జి-20 సదస్సులో వసుదైక కుటుంబం,సర్వమత సమభావన అనే భారతీయ విధానాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం మనకు కలుగుతుందన్నారు. భారత రాజ్యాంగ రచన సమయంలో స్వేచ్ఛ, సమానత్వంతో పాటుగా, సౌభ్రాతృత్యం అనే పదాన్ని రాజ్యాంగ పీఠికలో చేర్చడం జరిగిందన్నారు.అంబేద్కర్ విగ్రహాలను స్టేట్యూ ఆఫ్ ఫ్రాటార్నీటీగా పిలవాలని విద్యాసాగర్ రావు అభిప్రాయపడ్డారు.కేసిఆర్ పెట్టె 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కూడా స్టాట్యూ ఆఫ్ ప్యాటర్నటిగా పిలవాలని తాను ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కలిసి కోరుతానన్నారు.ఈ కార్యక్రమంలో గౌరీజీ యువ పురస్కార్ అవార్డు గ్రహీత శ్రావ్యరెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డా.జానారెడ్డి, ఝాన్సీ, రాష్ట్రీయ కళా మంచ్ జాతీయ సభ్యులు చక్రవర్తుల వేణు, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

